# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, మార్చి 2023 | 16 పేజీలు




## విద్యుత్ ఫెనాల్టీ పేరుతో రైస్ ఇండస్ట్రీని దోచుకున్న గత పాలకులు

విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

రైస్ మిల్లర్ అధ్యక్షుడిగా సోమనర్సయ్య ప్రమాణ స్వీకారం

16లో...



## అకాల వర్షంతో.. అపార నష్టం

నిండా మునిగిన మిర్చి రైతు

అసలే అరకొర దిగుబడి..

పైగా వర్షం దెబ్బ


నల్లి, జెమిని వైరస్‌తో రెండు సంవత్సరాలుగా దెబ్బతిన్న మిర్చి రైతు

అప్పుల ఊబిలో రైతన్న - ప్రభుత్వం ఆదుకోవాలని వేడ్కోలు

మఠంపల్లి ప్రభాతవార్త : ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఆరుగాలం పండించిన మిర్చి పంట గురువారం రాత్రి కురిసిన అకాలవర్షంతో తడిసి ముద్దయింది. రెండు సంవత్సరాలుగా పంట దిగుబడి రాక అరకొర పంట పండించిన రైతన్నను అకాల వర్షం నిండా ముంచింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు చివరి ప్రాంతంగా ఉన్న మఠంపల్లి, మేళ్లచెరువు, చింతల పాలెం మండలాలలో రైతులుమిర్చి, పత్తిపంటలను ఎక్కువగా సాగు చేసుకుంటారు. నల్లరేగడి నేలలు కావడంతో ఈ భూములు మిర్చి, పత్తి పంటలు పండించేందుకు అనుకూలంగా ఉంటాయి. మూడు మండలాలలో సుమారు 8,500 ఎకరాలలో ఈ సంవత్సరం మిర్చి పంట సాగు చేశారు.



2 లో..



## కంటి శస్త్ర చికిత్స కోసం ఎదురుచూపులు

స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలు

నడిగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టగా పరీక్షలు, కళ్లద్దాలు, ఉచిత మందుల పంపిణీకి పరిమితమైందని, కంటి శస్త్ర చికిత్సలు మాత్రం చేయించే విషయంలో ప్రభుత్వ స్పష్టత లేదని పలువురు అంటున్నారు. దగ్గర, దూరం చూపులకు సంబంధించి పరీక్షలు చేసి అందుబాటులో ఉన్న కళ్లద్దాలు ఇస్తున్నారు. అవసరమైతే ఆర్డర్ పెట్టి తెప్పించి భాదితులకు అందిస్తున్నారు. కంటి శస్త్ర చికిత్సలు మాత్రం చేయించే విషయంలో స్పష్టత లేకపోవడంతో భాదితులు అయోమయం చెందుతున్నారు. కంటి శస్త్ర చికిత్సలు ప్రభుత్వమే చేయిస్తుందని హామీ ఇచ్చిన నేపథ్యంలో అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే చెల్లించాలని ఆపరేషన్లకు ఎంపికైన బాధితులు కోరుతున్నారు.

2లో...

## సజావుగా ఇంటర్ పరీక్షలు

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



2లో...

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

జిల్లాలో ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని జిల్లా కలెకర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో గదులలో తిరుగుతూ పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. విద్యార్థులు హాజరు శాతం, పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం

## మైనర్ బాలికపై అత్యాచార కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష



2లో...

తుర్కపల్లి ప్రభాతవార్త: మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష విధించిన సంఘటన తుర్కపల్లి మండలంలో పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలో బాబులు నాయక్ తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే 24.7.2017 సంవత్స రంలో తండాకు చెందిన తమ కూతురికి కడుపు నొప్పి రావడంతో వైద్య చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అక్కడి డాక్టర్లు పరీక్షించి 7 నెలల గర్భం ఉందని తెల్చి చెప్పడం తో తన కూతురితో సహా తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో

## కంటివెలుగు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త : ఆత్మకూరు(ఎం) మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా పరిశీలించారు. శిబిరంలో అందుతున్న సేవలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ చేస్తున్న మందులు, అద్దాలు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం గ్రామంలో

2లో...



# అకాల వర్షంతో..

(మొదటి పేజీ తరువాయి..)

గత సంవత్సరం నల్లి, జెమిని వైరస్ సోకి ఎన్ని మందులు పిచికారీ చేసినప్పటికీ అం తంత మాత్రంగానే దిగుబడి వచ్చి పెట్టిన పెట్టుబడి రాక అనేక మంది రైతులు అప్పులపాలయ్యారు. ఈ సంవత్స రం పంట బాగా పండి అప్పులు తీరిపోతాయని ఎక్కువ మంది రైతులు మిర్చి పంటను సాగుచేశారు. గత సంవ త్సరం మాది రిగానే ఈ సంవత్సరం కూడా నల్లి, జెమిని వైరస్ లాంటి చీడపీడలు పంటలకు సోకి ఎన్ని రసాయని క మందులు పిచికారీ చేసినప్పటికీ ఎకరాకు 5నుండి 8 క్వింటాళ్లలోపు మాత్రమే దిగుబడి వచ్చింది. మిర్చి క్వింటా కు రూ.22 వేల నుండి రూ.25వేల వరకు ధర పలుకు తుంది. పంటకు గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ పంట దిగుబ డి రాక పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో రెండు సంవత్స రాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన మిర్చి రైతుకు పంట కూలీలతో కోయించి కళ్లాలలో నిల్వ ఉన్న పంట వర్షానికి తడిసిపోయింది. పండిన కాస్తపంట వర్షా నికి తడవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకు ంటున్నారు.

**రెండు సంవత్సరాలుగా పంట దిగుబడి లేక పూర్తిగా నష్టపోయాం.. రైతు ఎర్రెడ్ల ప్రతాప్‌రెడ్డి**

గత రెండు సంవత్సరాలుగా పది ఎకరాలలో మిర్చి పంట సాగు చేస్తున్నాను. ఎకరాకు కౌలు, రసాయనిక మందు లు, ఎరువులు, పంట కోసే కూలీలతో కలుపుకొని ఎకరాకు రూ.1 లక్ష 50 వేల పెట్టుబడి వస్తుంది. రెండు సంవ త్సరాల నుండి మిర్చి పంటకు నల్లి, జెమిని వైరస్ సోకి ఎకరాకు 5 క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వచ్చి ంది. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోగా ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టం వచ్చింది. దీంతో అప్పులపాలై ఏం చేయాలో తెలి యక దిక్కుతోచని స్థితిలో ఉన్నాం, మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

**అకాల వర్షంతో కల్లంలోఉన్న మిర్చి తడిసింది.. రైతు బాజోతు వెంకటేశ్వరనాయక్**

నాది రఘునాథపాలెం గ్రామం, గత రెండు సంవత్సరాలుగా 5 ఎకరాలలో మిర్చి పంటను సాగు చేస్తున్నాను.పం టకు చీడపీడలు సోకి పంట దిగుబడి రాక నష్టపోయిఉన్నాం. ఈ సం వత్సరం కూలీలతో పంట కోయించి కల్లంలో పంట ఆరబెట్టగా గురువారం రాత్రి కురిసిన అకా ల వర్షంతో టార్పాలిన్ పట్టాలు మిరపకా యలపై కప్పినప్పటికీ వర్షపు నీళ్ల మిరపకాయల కిందకు చేరి పంట తడిసిపోయింది. దీంతో పంట మొ త్తం తడిసి పూర్తిగా నష్టపోయా ను. ప్రభుత్వం ఆర్థికంగా నన్ను ఆర్థికంగా ఆదుకోవాలి.

# కంటి శస్త్ర చికిత్సల కోసం ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి..)

కంటి చూపుతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలందించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం 2018లో కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టింది. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులను ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేసింది. ఈ క్రమంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 19 జనవరి, 2023న రాష్ట్రంలో ప్రారంభించారు. 100 రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. ప్రతి గ్రామపంచాయితీలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి కంటి పరీక్షలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టగా పరీక్షలు, కళ్లద్దాలు, ఉచిత మందుల పంపిణీకి పరిమితమైందని, కంటి శస్త్ర చికిత్సలు మాత్రం చేయించే విషయంలో ప్రభుత్వ స్పష్టత లేదని పలువురు అంటున్నారు. దగ్గర, దూరం చూపులకు సంబంధించి పరీక్షలు చేసి అందుబాటులో ఉన్న కళ్లద్దాలు ఇస్తున్నారు. అవసరమైతే ఆర్డర్ పెట్టి తెప్పించి బాధితులకు అందిస్తున్నారు. కంటి శస్త్ర చికిత్సలు మాత్రం చేయించే విషయంలో స్పష్టత లేకపోవడంతో బాధితులు అయోమయం చెందుతున్నారు. కంటి శస్త్ర చికిత్సలు ప్రభుత్వమే చేయిస్తుందని హామీ ఇచ్చిన నేపథ్యంలో అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే చెల్లించాలని ఆపరేషన్లకు ఎంపికైన బాధితులు కోరుతున్నారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రులకు వెళ్లాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి స్వంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించుకోవడం బాధితులకు భారమవుతుంది. ప్రభుత్వం ఖర్చు భరించే విషయమై అనేక సందేహాలు బాధితులను వెంటాడుతున్నాయి. ఆపరేషన్లకు ఎంపికైన వారి వివరాలను వైద్యాధికారులు నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. ఆపరేషన్లు చేయాలని ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు లేవని పలువురు డాక్టర్లు పేర్కొంటున్నారు. పేదలు స్వంత ఖర్చు వెచ్చించి కంటి ఆపరేషన్లు చేయించుకునే ఆర్థిక సో ్థమత లేకనే కంటి వెలుగు శిబిరాలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం శోచనీయమంటున్నారు. రెండవ విడత శిబిరాలను ప్రారంభించి రెండు మాసాలు కావస్తున్నా ఆపరేషన్ల విషయమై స్పష్టత లేకపోవడం శోచనీయ మంటున్నారు. కంటి శస్త్ర చికిత్సల ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని ఎంతో ఆశతో ఉన్న బాధితులు నిరాశ చెందుతున్నారు. ఇదిలా ఉండగా దూరం, దగ్గరి చూపు కళ్ల జోళ్లు కూడా సరిపడా లేవు. ఆర్డర్ పెట్టి తెప్పించి ఇచ్చే సరికి 10-15 రోజుల సమయం తీసుకుంటుంది. కంటి పరీక్షలు చేయించుకున్న కొందరికి నేటికీ కళ్లద్దాలు అందలేదంటున్నారు.


పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు, అడ్రస్ వైద్యాధికారులు, సిబ్బంది వద్ద ఉండడంతో కళ్లద్దాలు రాగానే అవసరమైతే ఇళ్లకు వెళ్లి అందజేయాలని నిర్ణయించారు. గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ముమ్మరంగా సాగుతు న్నాయి. వారంలో ఐదు రోజులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం శిబిరాల ను గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. అధికారులను, ప్రజాప్రతినిధులను అంద రినీ భాగస్వామ్యం చేసి శిబిరాల విజయవంతానికి కృషి చేస్తున్నారు. శిబిరా ల వద్దకు రాలేని వృద్ధులను వైద్య సిబ్బంది ఇళ్లకు వెళ్లి తీసుకువచ్చి పరీక్షలు చేయిస్తున్నారు. శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల్లో విస్తృ తంగా ప్రచారం చేస్తున్నారు. కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అంటున్నారు.

ఈ నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి చూపు సమస్యలు ఉంటే శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. కంటి శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారికి చికిత్సలకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని ఈ విషయమై స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతునా ్నరు. గ్రామాల్లో కంటి వెలుగు శిబి రాలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రారంభించిన నేపథ్యంలో కంటి శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వమే చేయిస్తుందని సభాముఖ ంగా చెబుతు న్నారు. ఈ పథకం వలన పేదలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొంటున్నారు. వాస్తవ రూపంలో శస్త్ర చికిత్సల విషయంలో మాత్రం స్పష్టత రావడం లేదు.

# ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయం

**- మంత్రి జగదీష్‌రెడ్డి**

మిర్యాలగూడ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త



సమాజంలో ఎంత పేరు ఉన్న కుటుంబ పోషణ కొరకు ఎన్ని అస్తులు సంపాదించుకున్నా.. జన్మనిచ్చి ఊరికి ఏదో మేలు చేయాలన్న సంకల్పంతో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆసుపత్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో నూకల వెంకట్‌రెడ్డి చారిటబుల్ అధ్వర్యంలో రూ.50లక్షల విలువలో నిర్మించిన ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, గాదరి కిశోర్, ఫైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంఎల్‌సి కోటిరెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర ్భంగా అయన మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంత ప్రజలకు వైద్యులు అందించేందుకు ట్రస్ట్ నిరా ్వహకులు నూకల గౌతమ్‌రెడ్డి , ఎసిబి నూకల ఉదయ్‌కుమార్‌రెడ్డి లు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సేవా దృక్పథంతో ఏరా ్పటు చేసిన ఆసుపత్రి నిర ్వహణ తన సొంత ఖరు ్చలతో చేపట ్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ సంస్థ అభివృద్ధి చైర్మన్ తిప ్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి , మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐ ముత్తినేని సత్య నారాయణ, ప్రముఖ రైస్‌మిల్లర్ , టిఆర్‌ఎస్ జిల్లా విజం రాజేంద్రప్రసాద్, సర్పంచులు మద్దెల శ్రీలతవిక్టర్, చౌగాని బిక్షంగౌడ్, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్), నాయకులు విక్టర్, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలు, డాక్టర్ బొక్రే నాగేందర్, డిప్యూటి డిఎంహెచ్‌ఒ డాక్టర్ కేసా రవి, ప్రసాద్, సజ్జల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందని, పరీక్షలు సజావుగా జరిగేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 13656 మంది, జనరల్ విద్యార్థులకు గాను 13,159 మంది విద్యార్థులు హాజరు, 497 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 1797 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 1643 మంది విద్యార్థులు హాజరు, 154 మంది విద్యార్థులు గైర్హాజరు అయినారని, మొత్తంగా 15,453 మంది విద్యార్థులకు గాను 14802 మంది హాజరై పరీక్షలు వ్రాయగా, 651 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదుకానట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంటర్మీడియేట్ విద్యాధికారి దస్రు నాయక్ పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచార కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

(మొదటి పేజీ తరువాయి..)

అప్పటి కేసు నమోదు చేసుకుని విచారణ జరిపి నిందితుడు మాదోతు శ్రీకాంత్‌పై క్రైమ్ నెం.99/2017 ఫోక్సో యాక్ట్ ప్రకారం ఆమెను లైంగిక దాడికి పాల్పడ్డాడని కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణ పూర్తయిన తర్వాత తేది.17.03.2023 శుక్రవారం భువనగిరిలోని ఫోక్సో కోర్ట్ న్యాయమూర్తి మారుతిదేవి నిందితుడికి 20సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2వేలు జరిమాన విధించారు. ఈ కేసులో సాక్ష్యాదారాలు సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిఐ ఆంజనేయులు, సిడిఓ అశోక్, తుర్కపల్లి పిసి, ఎడల్ పిసి, రాచకొండ సిపి దేవేంద్రసింగ్ చౌహాన్ వారి కృషికి రివార్డులు ప్రకటించారు.

# కంటివెలుగు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. మొక్కల సంరక్షణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విలియం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదగిరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణిస్తున్న కారులో మంటలు

**తప్పిన పెను ప్రమాదం**

హుజూర్‌నగర్ మార్చి 17 ప్రభాతవార్త



ఇటీవల కారులో మంటలు తరుచుగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎండాకాలంలో అయి తే మరీ ఎక్కువ. ఖరీదైన కారు అయినా సరే ఫ్యామిలీతో ప్రయాణం చేయాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంనుండి బయలుదేరి వెళుతున్న ఏపి 36 హెచ్4112 నెంబర్‌గల కారు శుక్రవారం ఉదయం మంటలలో తగలబడి పోయింది. కారు ఇంజన్‌లో నుండి అకస్మాత్తుగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగా యి. దీంతో కారులోఉన్న ఇరువురు వెంటనే కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కారులోఉ న్నవారు కిందకు దిగగానే కారు పూర్తిగా మంటలలో దగ్ధమైంది. అటువైపు వెళుతున్న వారు ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. వివరాలలోకి వెళితే కిష్టాపురం గ్రామానికి చెందిన సయ్యద్ ముబిన్, మస్తాన్ వలి అన్నదమ్ములు. ఇరువురు రోజు మాదిరిగానే మఠంపల్లిలో ఉన్న వారి బైక్ మెకానిక్ షెడ్‌కి వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. దగ్గరలో ఉన్న నీటి సహాయంతో కారు మంటలను ఆర్పివేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. ఏదిఏమైనప్పటికీ కారులో ఉన్న ఇరువుకి ప్రమాదం తప్పడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 17 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురు వారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికా రి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు ఉన్నారు.

## మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయండి: రణపంగకృష్ణ

పెన్‌పహాడ్, మార్చి 17, ప్రభాతవార్త:



ఈ నెల 19న రాయిని గూడెంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం దూపాడ్, లింగాల, గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం నాటి ఇసునూరు దొర్లను తరిమి కొట్టిన యోధురాలు ఎర్రజెండా ముద్దుబిడ్డ నిరంతరం ప్రజల పక్షాన అసెంబ్లీలోను అనేక సార్లు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని పోరాడినటువంటి యోధురాలు ప్రథమ వర్ధంతి నిర్వహిస్తుండగా ఈ సభను కార్మికులు కర్షకులు విద్యావంతులు మేదావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చి రాములు, బాదే సత్యవతి, మట్టయ్య, సోమమ్మ, రవి, అనీల్, మదు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాతా కార్యక్రమం

అర్వపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురురవారం మండల పరిదిలోని రామన్న గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు సాంస్కృతిక సారథి కళాకారులు కంటి వెలుగు, ఇతర సంక్షేమ పథకాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ వీరమ్మ, ఇంచార్జ్ ఎంపీఓ ఉపేందర్, తెలంగాణ సంస్కృత సారథి సూర్యాపేట లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్లు నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలి

అర్వపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:




ఈ నెల 19న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. అర్వపల్లిలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దోపిడి దారులు, జాగిర్దర్, జమీందారు విధానానికి వ్యతిరేకంగా నిజాం ప్రభుత్వం గద్దె దిగేంతవరకు ఆయుదం బట్టి పోరాడిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. ఆమె పీడిత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడి ఎర్రజెండాకే వన్నె తెచ్చిందన్నారు. ఈ నెల 19న సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయనిగూడెంలో జరగనున్న వర్ధంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మెడబోయిన సైదులు, మెడబోయిన లింగయ్య, ఉడుగు సైదులు, ఒర్రె సాయమ్మ, మెడబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన నాయకులు

పెన్‌పహాడ్, మార్చి 17, ప్రభాతవార్త:



గురువారం అనారోగ్యంతో మృతి చెందిన టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగ రావు, బిర్యేస్ నాయకులు ఇంద్రసేనారావుల మాతృమూర్తి పొన్నమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబుగౌడ్ శుక్రవారం పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. ఆయనతోపాటు మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కొన వెంకన్న, రాష్ట్ర వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్షులు కలంచర్ల సొడయ్యయాదవ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ సూర్యాపేట పట్టణ అద్యక్షులు రావుల రాంబాబు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి వెంకన్న, కలంచర్ల రాము, చెరుకుపల్లి వెంకన్న, మామిడి సైదులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఆయుష్ అవుషద కిట్ల పంపిణీ

ఆలేరు, మార్చి 17, ప్రభాతవార్త:



ఆలేరు మండల హోమియో వైద్యాదికారి డాక్టర్ లలితా ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక బాలికల జేడీపీ పాఠశాలలోని అమ్మాయిలకు ఆయుష్ ప్రోగ్రామ్ ద్వారా హెల్త్ కిట్లను శుక్రవారం రోజున అందజేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ, ఎమ్మెల్యే జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఆలేరు మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, పల్లె సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నమ్మకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఆర్డీఆర్

పెన్‌పహాడ్, మార్చి 17, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, రైసాస జిల్లా డైరెక్టర్ తూముల ఇంద్రశేనరావు సోదరుల మాతృమూర్తి తూముల పొన్నమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం మాజీ మంత్రి ఏఐసీసీ సభ్యులు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొనమ్మ లేని లోటు కుటుంబానికి పార్టీకి తీరని లోటని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల పార్టీ అద్యక్షులు సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు, నూకల సుదర్శన్‌రెడ్డి, కోతి గోపాల్‌రెడ్డి, మామిడి వెంకన్న, గార్లపాటి వెంకట్‌రెడ్డి, సందీప్ రాతోడ్, శివా నాయక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

అర్వపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:



మండల పరిదిలోని రామన్నగూడెం గ్రామంలో అని రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు గురువారం ముగిసాయి. ఈ పోటీలలో మొదటి, రెండు స్థానాలలో శాలి గౌరారం మోత్కూర్ నిలిచాయి. మొదటి బహుమతి 25 వేలు, రెండవ బహుమతి 10 వేలు, షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహకుడు కేతిరెడ్డి శివారెడ్డి, గ్రామస్తులు సైదులు, సూర్య వర్ధన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, నరేష్, గణేస్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత


ఆలేరు, మార్చి 17, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామానికి చెందిన బండి రామ్ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి శుక్రవారం రోజున కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు జనగా శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ దశరథ గణేస్, బిక్షపతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఆత్మకూర్‌ఎస్ మండలం నిమ్మికల్ సమీపంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నాయకులు దగ్గుల వినోద్ మహేశ్వరి, అర్వపల్లిలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో కనుక సైదులు మాదవిల వివాహ వేడుకలకు జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, దావుల రామలింగయ్య, కనుక శ్రీనివాస్ దావుల లింగయ్య, బైరబోయిన పెద్దయ్య, దాసరి ఉషయ్య, తూటిపల్లి మల్లేష్, గుగ్గిల్ల వేణు, బైరబోయిన సంతు, కోమారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, మార్చి 17 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా గుడివాడ మండలం బేతవోలు గ్రామానికి చెందిన పాతూరి జగదీష్(41) వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై గురువారం సాయంత్రం హైద్రాబాద్‌కు బయలుదేరాడు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారుకు రాగానే ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. దీంతో జగదీష్ తల, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. జీఎంఆర్ పెట్రోలింగ్ సిబ్బంది గమనించి వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్థారించారు. మృతుడి భార్య హైమావతి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## కన్నుల పండుగగా .. శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలు







*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం రంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తగ్రేసరుల గోవిందా.. గోవిందా.. నామస్మరణ, వేద పండితుల మంత్రోత్సవాల మధ్య శ్రీ వెంకటేశ్వరుడు శ్రీ పద్మావతి, అలివేలు మంగలకు మాంగళ్య దారణ గావించారు. వేలాది మంది భక్తులజనుల జయజయ ధ్వనులతో ఆలయ పరిసరాలు మిన్నంటాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ ముందు భాగంలో విశాలమైన ప్రాంగణంలో భక్తజన సంద్రోహం మధ్య కన్నుల పండగ్గ తీర్చిదిద్దిన కల్యాణ పందిరిలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి రాజు–సంధ్య, ఆలయ చైర్మన్ సుర్కంటి మహేందర్‌రెడ్డి–ఉమ, ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు–స్వప్నల దంపతులు దేవదేవుడికి కన్యాదానం గావించారు. ఆలయ అర్చకుల వేద మంత్రోత్సవాలను గావించగా కల్యాణంలో జిల్లాలో చిన్న తిరుపతిగా ప్రసిద్ధ చెందిన శ్రీ బాలాజీ ఆలయ ప్రాంగణలో జరిగిన ఈ వేడుకల్లో పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని కల్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆలయ తిరు విధులతో పాటు పట్టణ పురవీధుల గుండా శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠింపజేసి కోలాట భజన మండలి ప్రతినిదుల కోలాట నృత్యాలతో శోభయాత్ర నిర్వహించారు. కల్యాణోత్సవాలకు ముఖ్య అతిధులుగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరు కాగా వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కొసనం రాంరెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, మత్తుల స్వామి, తాడూరి శిరీష పరమేష్, నాయకులు ఉస్కాగుల రమేష్, సుర్కంటి కనకారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కానుగు శేఖర్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, చెవ్వగోని వెంకటేశం, కానుగుల వెంకటయ్య, మంచికంటి భాస్కర్‌గుప్తా, చిక్కా నర్సింహా, బడుగు మాణిక్యం, బాల్యం వెంకటాచలపతి, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, బోరెం శేఖర్‌రెడ్డి, గట్టు పవన్, గోశిక రవి, ముత్యాల మోహన్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఉష్కాగుల రమేష్, చెవ్వగోని వెంకటేశం, బొడ్డు రాజేందర్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, యానాల రాజశేఖర్‌రెడ్డి, మునుకుంట్ల జంగయ్యగౌడ్‌లతో పాటు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి సిపిఐ : పల్లా వెంకట్‌రెడ్డి

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

బిజెపి మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టడం కోసం తెలంగాణ వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి నెల రోజుల పాటు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజల మధ్య కులం పేరుతో, మతం పేరుతో వైశమ్యాలను రెచ్చగొడుతూ, మరో వైపు దేశంలో ప్రశ్నించే గొంతుకలు, మేధావులు, కవులు, రచయితలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలులో నిర్బందిస్తున్నారన్నారు. ఇది ప్రజా స్వామ్యానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఆదాని, అంబానీలకు దోచిపెడుతూ ప్రబుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ జాతి సంపదను విధ్వసం చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ పేరుతో ఏప్రిల్ 14 నుంచి నెల రోజుల పాటు పాదయాత్రలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. చౌటుప్పల్ సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో



జరిగిన ఈ కార ్యక్రమంలో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఎండి.రహమాన్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, సుర్వి నర్సింహా, పొట్ట సత్యం, మంచాల జంగయ్య, పల్లె మల్లారెడ్డి, లింగస్వామి తదితరులున్నారు.

## బిజెపి తెలంగాణ ఇంచార్జీ తరుణ్ చుగ్‌ను కలిసిన గూడూరు



*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*

న్యూఢిల్లీలోని బిజెపి జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచాఈర్జ తరుణ్ చుగ్‌ను శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పోచంపల్లి పట్టు శాలువాతో సత్కరించారు. భువనగిరి అసెంబ్లీ నియోజవకర్గంలో గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, చేనేతలకు ఆసు యంత్రాలు, రజకకులకు ఎలక్ట్రిక్ ఇస్త్రీ పెట్టేలను, నాయి బ్రాహ్మణులకు అత్యాధునిక వృత్రి యంత్రాలను, 800 మంది పేద విద్యాధికులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, వసతి కల్పించడం ద్వారా దాదాపు 280 మంది ప్రిలిమినరీ, ఈ వెంట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష కోసం అర్హత సాధించారని వివరించారు. అతంర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామ పారిశుధ్య మహిళా కార్మికులను గౌరవిస్తూ పట్టు చీరలతో సత్కరించినటుల ఆయన వివరించారు. అసెంబ్లీ నియోజవకర్గంలో వివిధ రైతుల సమస్యల గురించి హైద్రాబాద్‌కి అతి సమీపంలో ఉన్న భువనగిరి అసెంబ్లీలో ఐటి ఉద్యోగ రూపకల్పనలో కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని, కేసిఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఉద్యమాలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎంపిపి సుధాకర్‌గౌడ్

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అదే విధంగా బ్రహ్మణపల్లి గ్రామంలో చెరువు వద్ద జరుగుతున్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా॥సుప్రియ, మార్కెట్ డైరెక్టర్ సుర్కంటి సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సుర్కంటి బాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు కొలను నర్సిరెడ్డి, నాయకులు గూడూరు మహిపాల్‌రెడ్డి, యాదగిరి, వెంకటేశం, మధు, పంచాయతీ కార ్యదర్శి వి.ఇందిరా, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది,



గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

*మర్రిగూడ, మార్చి 17 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లపంగి రత్నం శ్రీలతల కుమారుడు కిడ్నీ, లివర్, గుండె సంబంధిత వ్యాధులతో భాదపడుతూ హైద్రాబాద్‌లోని కొత్తపేట పారమిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత రెండు రోజుల క్రితం ఆసుపత్రి వైద్య ఖర్చులకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చల్లమల కృష్ణారెడ్డి హాస్పిటల్ ఫీజు మొత్తం చెల్లించినప్పటికీ పరిస్థితి విషమించి మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల చేతుల మీదుగా భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లఫ ంగి వెంకటేష్, వడ్డె నరేష్, లఫంగి కృష్ణయ్య, లఫంగి అనంతం తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*మర్రిగూడ, మార్చి 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 168లో 63 గుంటల భూమిని సంపూర్ణంగా అమ్ముకున్న పిట్టల లచ్చయ్య, మాడ ం పద్మలు తప్పుడు పత్రాలతో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఎమా ్మర్పీఎస్, సిపిఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సదరు స్థలాన్ని బాణాల కృష్ణాచారి కొనుగోలు చేయగా మాడం పద్మ తప్పుడు పత్రాలతో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారన్నారు. తప్పుడు పత్రాలపై క్షేత్ర స్థాయిలో బహిరంగ విచారణ జరిపి ఆక్రమణలకు పాల్పడుతున్న మాడం పద్మ, అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా సంబంధిత అధికారులు స్పందించలేదన్నారు. ఇప్పటికైనా మా కుటుంబానికి న్యాయం చేయాలని, పోలీసులు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో భాదిత కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు



*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ఆర్టీసి ప్రయాణికుల ప్రాగణంలో శుక్రవారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని ఆర్టీని ఎస్ఐ అనిల్‌కుమార్, నార్కట్‌పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎం.వెంకటమ్మ,లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్టాండ్‌లో చిన్న పిల్లతతో ప్రయానం సాగిస్తున్న వారు పిల్లలకు పాలు పట్టడం కోసం బేబీ ఫీడింగ్ రూంను సైతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ బేబీ ఫీడింగ్ గదిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సూపర్‌వైజర్ యాసిన్ అలీ, ఎంఎ.రసూల్, రామచంద్రం, శ్రీనివాస్, సురేష్ తదితరులున్నారు.

## అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్టిస్తే కఠిన చర్యలతో పాటు బైండోవర్ తప్పదు : డిసిపి

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఇటీవల ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రయత్నం చేసిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాదాద్రి జోన్ డిసిపి ఎం.రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యాదాద్రిభువనగిరి జోన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఎటువంటి విగ్రహాన్ని ఆవిష్కరించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పరిమిత కాలమైన ఒక ఏడాది పాటు తహశీల్దార్ ముందు బైండోవర్ కూడా చేయబుతుందన్నారు. ప్రభుత్వ స్థలంలో విగ్రహాల ప్రతిష్టాపన అనుమతులు సంబంధిత గ్రామ పంచాతయీ అధికారికి గాని పంచాయతీ తీర్మానమునకు గానీ ఎటువంటి అర్హత లేదన్నారు. విగ్రహాల ప్రతిష్టాపనకు అనుమతులు కేవలం జిల్లా కలెక్టర్ ఆధీనంలోనే ఉంటాయనే విషయాన్ని గమనించుకోవాలని కోరారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

*కోదాడ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త)*

బహుజన ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. పేపర్ లీకేజితో అన్యాయానికి గురైన నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తూ పట్టణంలోని రంగా థియేటర్ ఎదురుగా ఆయన నిరసన ప్రదర్శన నిర్వహించారు. పేపర్ లీకేజ్ స్కామ్‌పై ప్రశ్నిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడాన్ని



ఆయన తీవ్రంగా ఖండించారు. బహుజన ఉద్యమాన్ని అణగదొక్కాలని చూస్తే అది మరింత రెట్టింపు అవుతుందని హెచ్చరించారు. ఈ స్కాంకు కారణమైన వారిని జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను హౌస్ అరెస్టు నుండి విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బిఎస్పీ ఉద్యమాలు ఉధృతం అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశత్వ పాలనను గద్దె దింపాలని బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్, జిల్లా కార్యదర్శి సాలె రామారావు, ఉపాధ్యక్షుడు చింతల రమేష్, ప్రధాన కార్యదర్శి కంభంపాటి శ్రావణ్‌కుమార్, ఆంథోటి జ్యోతి, వెంపటి నాగమణి, నాగమల్ల జ్యోతి, కలకొండ భరత్, నేలమర్రి శ్యాం, గొర్రె మంజుల, బోడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో గేదె మృతి

*మునగాల, మార్చి 17 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గురువారం సంభవించిన ఈదురు గాలులు, అకాల వర్షాలకు తీవ్ర నష్టం సంభవించింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పనస కోటేశం ఇంట్లో విద్యుత్ తీగలు తెగిపడడంతో విద్యుద్ఘాతానికి గురై గేదె మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 80 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# గ్రూప్-I ప్రిలిమ్స్ రద్దుకు దీక్ష చేపట్టిన కొల్లు

*కోదాడ రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త)*



గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేసి టిఎస్‌పిఎస్‌సికి నూతన కమిటీని నియమించాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా శుక్రవారం సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు తన నివాసంలో నల్లని దుస్తులు ధరించి ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి వైఫల్యాలపై, ప్రజా ఉద్యమాలను అప్రజాస్వామికంగా పోలీస్ బలగాలతో ముఖ్యమంత్రి కెసిఆర్ అణచివేయడానికి నిరసనగా ఈ దీక్షకు పూనుకున్నట్లు ఆయన తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

*మునగాల, మార్చి 17 (ప్రభాతవార్త)*

దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు వెంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిజిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షల వ్యయంతో నూతనంగా మూడవ అంతస్తు గోపురం నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహర్దశ వచ్చిందని ఆయన తెలిపారు. సనాతన హిందూ



ధర్మరక్ష, పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 4805 ఆలయాలకు దూప, దీప నైవేద్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి రూ. 6 వేలు చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకుంటున్నదన్నారు. ప్రతి దేవాలయానికి రూ. 6 వేల చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకుంటుందన్నారు. దీంట్లో రూ. 2 వేలు నిత్య పూజల కోసం, రూ. 4 వేలు అర్చకుల కోసం ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ వీరమ్మ, రైతు సమితి అధ్యక్షుడు ఇ ంద్రారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ పుష్పావతి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ పాలకవర్గ సభ్యులు, దేవాలయ పాలకవర్గ సభ్యులు, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పాషా, నాయకులు దస్తగిరి, వీరయ్య, ఈవో చలపతి పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ



*కోదాడ రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త)*

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నటువంటి గ్రామపంచాయితీ భవనానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. 500 జనాభా కలిగిన ప్రతి గ్రామాన్ని గ్రామప ంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కెసిఆర్‌దన్నారు. నేరుగా గ్రామపంచాయితీలకే నిధులు కేటాయించి సర్పంచ్‌లే అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, జడ్పీటిసి మండలపు కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపిపి మల్లెల రాణి, ఉపసర్పంచ్ ఆదినారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు అప్పారావు, నాయకులు జగ్గయ్య, శ్రీకాంత్, రాఘవులు, వీరేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ కార్యాలయ సిబ్బంది చైర్మన్ సమావేశం

*కోదాడ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త)*



కోదాడ పిఏసిఎస్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ ఆవుల రామారావు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఎరువుల అమ్మకాలు, రైతుల వద్ద నుండి లోన్ల రికవరీ, హెచ్ఆర్ పాలసీపై డిసిసిబి నల్లగొండ నుండి వచ్చిన సర్క్యులర్ గురించి చర్చించారు. సర్క్యులర్‌లో ఉన్న అంశాలను సిబ్బందికి వివరించారు. హెచ్ఆర్ పాలసీ అమలైన దగ్గరి నుండి సర్క్యులర్‌లో ఉన్న అంశాలను పాటించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. ఈ నెల చివరి వరకు రైతుల వద్ద నుండి రావాల్సిన రుణాలను నూరు శాతం రికవరీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ సోమపంగు పార్వతి, సీఈవో మంద వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 17 (ప్రభాతవార్త)*

2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే విటిజి సెట్ - 2023కు ఈ నెల 20 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సెట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో బిజెపికి పెరిగిన ఆదరణ

*నడిగూడెం, మార్చి 17 (ప్రభాతవార్త)*

ఉమ్మడి రంగారెడ్డి - మహబూబ్‌నగర్ - హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన ఎవిఎన్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు హర్షం ప్రకటించారు. రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరుగుతుందనడానికి ఎవిఎన్‌రెడ్డి గెలుపే నిదర్శనమన్నారు. అధికార బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల ఫలితం తగిన గుణపాఠం చెప్పిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. బిజెపికి రోజు రోజుకు గ్రామాల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపి జరగబోయే ఎన్నికల్లో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్నారు.

# విద్యుత్ మోటార్ ఏర్పాటుతో తొలగిన నీటి సమస్య

*నడిగూడెం, మార్చి 17 (ప్రభాతవార్త)*



నడిగూడెం గ్రామ వెలుపల మంచి నీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ మోటార్ కాలిపోవడంతో కొద్ది రోజులుగా ప్రజలు తాగు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తరుచూగా మోటార్ కాలిపోతుం డడంతో పలు వీధుల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు. అయినప్పటికీ ఇబ్బందులు తీరకపోవడంతో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ 5 హెచ్‌పి కొత్త విద్యుత్ మోటార్‌ను తెప్పించి ఏర్పాటు చేయించారు. దీంతో శుక్రవారం మంచి నీటి సరఫరా పునరుద్ధరణ జరిగింది. దీంతో ప్రజల ఇబ్బందులు తొలగాయి.

# పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట: చాడ కిషన్‌రెడ్డి

*శాలిగౌరారం, మార్చి 17 (ప్రభాతవార్త)*



పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో నీటి శుద్ధి కేంద్రాన్ని చాడ కిషన్‌రెడ్డి సర్పంచ్ గౌర వీరయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరును విస్మరించి నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంటు వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ యూసుఫ్, మాజీ ఎంపిటిసి వడ్లకొండ భిక్షంగౌడ్, ఉపసర్పంచ్ పడాల లింగమ్మ వెంకన్న, డైరెక్టర్ పడాల సత్తయ్య, నీటి శుద్ధి కేంద్రం నిర్వాహకులు నూతి సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



*మర్రిగూడ, మార్చి 17 (ప్రభాతవార్త)*

మండలంలోని ఎరగండ్లపల్లి, అజిలాపురం, వెంకేపల్లి గ్రామాల్లో గురువారం కురిసిన వడగళ్ల వర్షం, ఈదురుగాలులకు దెబ్బతిన్న వరి పొలాలు, కూరగాయల తోటలను శుక్రవారం మండల వ్యవసాయాధికారిణి స్పందన పరిశీలించారు. మండలంలోని 173 ఎకరాల్లో వరి పంట, 85 ఎకరాల్లో పండ్లు, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. జరిగిన పంట నష్టం వివరాలను సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ సాగులో రైతులు తీసుకోవాల్సిన తెగుళ్ల నివారణ, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*

క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. దివంగత మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే షటిల్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాడ్మింటన్ ఆడడంలో శరరీ అవయవాలు అన్నీ కదులుతాయన్నారు. క్రీడల ద్వారా రోజు రోజుకు మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చున్నారు. బాల్యం నుండి విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు ఎలా ఉన్నా క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఇండోర్ స్టేడియం అభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి పూర్తి చేశానన్నారు. అదే విధంగా ఇండోర్ స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లా కేంద్రంలో 30 ఎకరాల స్థలంలో క్రీడా గ్రామాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోచింగ్, టైలరింగ్, కరాటే శిక్షణ, ఉద్యోగ నోటిఫికేషన్‌లకు ఉచిత కోచింగ్‌తో పాటు గ్రంథాలయ నిర్వహణతో పాటు షుగర్, బిపి, ఫిట్స్, పక్షవాతం రోగులకు ప్రతి నెలా మూడవ ఆదివారం మందులు ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడల నిర్వాహకుడు మల్లు అరుణ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఆర్థో సమస్యలు వస్తే తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, యాట గోవర్ధన్‌రెడ్డి, పదతులు శ్రీనివాస్, సీఐ ఆదిరెడ్డి తహసీల్దార్లు మందడి మహేందర్‌రెడ్డి, చేపూరి కృష్ణయ్య, డిఎస్‌డివో మగ్బుల్ అహ్మద్, సయ్యద్ హాశం, కౌన్సిలర్ ప్రదీప్‌నాయక్, ఎంపిటిసి ప్రభాకర్‌రావు, రేకుల ప్రభాకర్, కందూరు శ్రీనివాస్, హేమంత్, ఉపేంద్ర స్వామి, జనార్ధన్, దామోదర్, పంతులు మురళి, ప్రకాస్, నారాయణ, పార్థు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



## తాజా ఆహార రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*

పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో తాజా ఆహార రెస్టారెంట్‌ను స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు రుచికరమైన ఆహార టిఫిన్లు అందుబాటులో ఉన్నాయని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు ఆలకుంట్ల నాగరత్నం రాజు, పల్లా ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఉట్కూరి వెంకట్‌రెడ్డి, ప్రదీప్‌నాయక్, వట్టిపల్లి శ్రీనివాస్, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, సాయి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, దోనాల నాగార్జున్‌రెడ్డి, వంగాల అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపును మెరుగుపర్చుకోవాలి: ఎమ్మెల్యే



*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి చూపును మెరుగుపర్చుకోవాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 29వ వార్డు లయన్ వాడలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా కళ్లద్దాలు పొందాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డిఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు, వార్డు కౌన్సిలర్ కొమ్ము నాగలక్ష్మి, వట్టిపల్లి పూజిత శ్రీనివాస్, మహిళా నాయకురాలు దుబ్బ రూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి



*చిట్యాల, మార్చి 17 ప్రభాతవార్త*


పట్టణంలోని 651 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌యాదవ్ డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 651లో గల 80 ఎకరాల భూమిని కాపాడాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూముల్లోకి వచ్చి ఫెన్సింగ్ వేసుకుని ఆక్రమిస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు తాత్కాలికంగా హడావిడి చేసి చేతులు దులుపుకోవడం జరుగుతుందని వినతి ద్వారా తెలిపారు. తక్షణమే మండల రెవిన్యూ అధికారులు సర్వే నెంబర్ 651లో సర్వే చేసి ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలాలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, వ్యకాస నియోజకవర్గ కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె షరీఫ్, రైతు సంఘం నాయకులు గుండాల సత్తయ్య, వర్గాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలి



*చిట్యాల, మార్చి 17 ప్రభాతవార్త*

ఎఫ్ఎల్ఎన్ స్టేట్ టీమ్ సభ్యుడు సిహెచ్. నర్సింగరావు మండలంలోని ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామరా ్ధ్యలను పరిశీలించారు. ఉపాధ్యాయుల భోదనను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిఆర్‌పి జయకాంత్ పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*చిట్యాల రూరల్, మార్చి 17 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరేందుకు ఈకేవైసీ నమోదు కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ శేపూరి రవీందర్ సహకారంతో ఆ పార్టీ 77వ బూత్ అధ్యక్షులు తెల్సూరి నర్సింహ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా రూ. 5 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 31 వరకు గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఉచితంగా ఈకేవైసీ చేస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మోర ధనుంజయ్య, సీనియర్ నాయకులు పొట్లపల్లి సుభాష్‌గౌడ్, మైల సత్తయ్య, గుండెబోయిన నర్సింహ, మోర నరేష్, కాటం సందీప్, హరీష్, మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*

జిల్లాలో కురిసిన వడగండ్ల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. గురువారం కురిసిన అకాల వర్షంతో జిల్లాలోని నాంపల్లి, మర్రిగూడ ప్రాంతాల్లో రైతులు పండించిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి వరి పంట సాగు చేసిన రైతులకు పొట్టలకు వచ్చి కోసే సమయంలో రాళ్ల పడి వరి పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఈ ఏడాదిలో వరి పంటలకు అగ్గి తెగులు వచ్చి తీవ్రంగా నష్టపోయారని, మళ్లీ వడగండ్ల వర్షం కురవడం మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా రైతుల పరిస్థితి మారిందన్నారు. అదే విధంగా బత్తాయి, నిమ్మ తోటలు రాళ్ల తాకిడికి పూర్తిగా నష్టపోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే క్షేత్ర స్థాయిలో పంట నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*

గురు_ తెలియని మహిళ మృతదేహం మండల పరిధిలోని మర్రిగూడ ఎఎంఆర్‌పి కాలువ కట్టపై శుక్రవారం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి వయస్సు సుమారు 30-35 ఉంటుందని తెలిపారు. మృతురాలి వివరాలు తెలిసినచో రూరల్ పోలీస్ స్టేషన్‌లో, ఎస్ఐ 9440795658, 8712670177లకు సమాచారం అందజేయాలన్నారు.

## ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక అయిన శివ లింగేశ్వరసాయి

*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*



చండీఘడ్ విశ్వవిద్యాలయ వేదికగా జరుగుతున్న అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2022-23లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థి రామినేని శివలింగేశ్వర సాయి కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు గాను ఖేలో ఇండియా పోటీలకు ఎంపికయ్యాడు. తమ విద్యార్థి అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వడం అత్యంత గర్వకారణమని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావులు ప్రశంసించారు. విద్యార్థులు విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ కోఆరి ్డనేటర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, పిడిలు డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు శివలింగేశ్వరసాయిని అభినందించారు.

## విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

*నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త*



విద్యుద్ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో ఉన్న టీఎస్ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ పెట్రోల్ బంక్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగంతుల శ్రీకాంత్(25) గత కొద్ది రోజులుగా నూతనంగా ఏర్పాటు చేసిన బంక్‌లో పని చేస్తూ గురువారం ఉదయం 10 గంటలకు డ్యూటీకి వెళ్లగా రాత్రి కూడా అక్కడే ఉండి తెల్లవారుజామున డ్యూటీలో ఉదయం పెట్రోల్ స్టాక్ ట్యాంకు నందు ఇనుప రాడ్‌తో చెక్ చేసే క్రమంలో వెనుక ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తగిలి కరెంట్ షాక్ కొట్టి కింద పడిపోగా అకస్మాత్తుగా స్థితిలోకి వెళ్లాడని తెలిపారు. అందులో పనిచేస్తున్న సిబ్బంది వెంటనే అతడిని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి నల్లగంతుల దశరథ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేయగా ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరుని రథోత్సవం



రైటప్‌:1. శ్రీవెంకటేశ్వరుని రథోత్సవ దృశ్యం (హెచ్‌ఎన్‌ఆర్ 01 జెపిజి)
2. శ్రీచక్రస్నాన దృశ్యం (హెచ్‌ఎన్‌ఆర్ 02 జెపిజి)

**మేళ్ళచెరువు మార్చి 17 (ప్రభాతవార్త)**

స్థానిక మైహోం ఇ ండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పురవీధులలో మేళతాళములతో, భజన కోలాటములతో రథోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వల్లభాపురం నాగరాజు, బెల్లంకొండ భాస్కర్‌ల సారధ్యంలో దివిటి ఉత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహా పూర్ణాహుతి, శ్రీచక్రస్నానము, శ్రీపుష్పయా గం, ద్వాదశ ఆరాధన, ద్వాదశ అవరణము, హారతులు, దైవనామస్మరణ భజనలు, వేద ఇతిహాస పురాణ స్తోత్ర దివ్యప్రబంధ పారాయణములు, గుడిసేవలు కన్నుల పండువగా జరిగాయి. షేక్ మీరా,వకీరా, గడిపల్లి రాంబాబు, దాతిపర్తి నర్సింహ, వాడపల్లి శంకరయ్య, ఇమామ్, సాయికుమార్, రాము, సన్నాయిబృందంవారి 12 ప్రదక్షణ ములలో ద్వాదశ ఆరాధనలో భక్తి గీతాల ఆలాపన ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమాలలో రామానుజ దాసులు చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి దంపతులు, వినోద్‌రావు భార్గవి, మునగాల రామ మో హన్‌రావు అరుణ, మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డిభాస్కర్ రెడ్డి, గుడిపూడి సుధాకర్‌రావు అరుణ, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, రాము, శ్రీనివాసరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నర్సింహ రంగాచార్యులు, శ్రీమన్నారాయణాచార్యులు, వెంకటకృష్ణమాచార్యులు, శ్రీరంగనాధాచార్యులు, నడాదూర్ శేషాచార్యులుతోపాటు చినజీయర్‌స్వామివారి శిష్యబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం**



**మేళ్ళచెరువు మార్చి 17 (ప్రభాతవార్త)**

మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన టిబి వ్యాధి నివారణ క్యాంప్‌ను దీర్ఘకాలిక వ్యాధుల రిజిస్టర్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రారంభసభలో డిఎంహెచ్‌వో మా ట్లాడుతూ టిబివ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు గ్రామ గ్రామాన వ్యాధి నిర్ధారణ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, టిబి నిర్మూలించేందుకు అట్టి రోగులకు ఉచితంగా మందులిస్తున్నామని, పోషక ఆహారం తీసుకునేందుకు టిబి వ్యాధిగ్రస్థులకు నెలకు రూ.500లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. రెండు వారాలపాటు దగ్గు, సాయంత్రంవేళలో జ్వరం, ఆకలి మంద గించడం, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు ప్రాథమికఆరోగ్య కేంద్రంలోగానీ, టిబి వ్యాధి నిర్ధారణ క్యాంపులలోగానీ ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. టిబి వ్యాధి ఉన్న ఒక వ్యక్తి నుండి 15 మందికి టిబి సోకే ప్రమాదం ఉందని, దీనివల్ల ఆరోగ్యవంతులు కూడా ఇబ్బందులు పడతారని, టిబి అనుమానం ఉన్నవారు తప్పని సరిగా పరీక్షలు చేయించుకొని ఉచిత వైద్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మండల వైద్యాధికారి డా.ప్రేమ్‌సింగ్, సర్పంచ్ మైలా మల్లికార్జున్‌రావు, సిహెచ్‌వో కృష్ణయ్య,బందెల రాములు, శ్రీనివాసరెడ్డి, పద్మ, రేణుక, సుజాత, వాసవి, సైదమ్మ, కరుణతో పాటు వైద్యసిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల పొడిగింపు

**తుంగతుర్తి, ఖిఖిమార్చి 17, (ప్రభాతవార్త):**



తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఐదవ తరగతి ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శ్యామలత కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవేశాలకు దరఖాస్తులను ఈ నెల 20 వరకు పొడిగించినట్లు తెలిపారు. తెలిపారు. ఏప్రిల్ 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుం దన్నారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామ పంచాయితీని సందర్శించిన కార్పొరేషన్ ఈడీ

**తుంగతుర్తి, మార్చి 17, (ప్రభాతవార్త):**

తుంగతుర్తి, వెలుగుపల్లి గ్రామపంచాయితీలను శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. శిరీష, సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ మేరకు ఆయా గ్రామపంచాయితీ రికార్డులను, ఈజీఎస్ రికార్డులను, అంగన్వాడీ సెంటర్, మన ఊరు మన బడిలో ఎంపికైన ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ. భీమ్‌సింగ్‌నాయక్, పంచాయితీ కార్యదర్శులు నాగు, భీమారెడ్డి తదితరులు ఉన్నారు.

## వైస్ ఎంపిపి తాళ్లూరి జన్మదినం సందర్భంగా అన్నదానం

**నేరేడుచర్లటౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)**



నేరేడుచర్ల మండలపరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా శుక్రవారం వాసవి క్లబ్‌ఉపాధ్యక్షుడు పొల్సాని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద ఇండ్ల పట్టాల కోసం ధర్నా చేస్తున్న నిరుపేద మహిళలకు పలువురికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ జోన్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఊట్కూరి నటరాజ్, మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య, ప్రముఖ వ్యాపార వేత్తలు నీలా శ్రీనివాస్, పోతుగంటి సత్యనారాయణ, అశోక్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**నేరేడుచర్లటౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)**

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న ఉదయం 11 గంటలకు ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండివో బి.శంకరయ్య తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు. మండలస్థాయి అధికారులు ఆయా శాఖల పూర్తి ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ అరెస్ట్‌ను నిరసిస్తూ రాస్తారోకో

**నేరేడుచర్లటౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)**



బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ అరెస్ట్‌ను నిరసిస్తూ నేరేడుచర్లలో బిఎస్‌పిపార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్రశ్నపత్రాలు లీకేజీలు, నిరుద్యోగుల పాలిట కాలయముడిగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ బిఎస్‌పి అన్నారు. అరెస్ట్‌లతో ఉద్యమాలను అణిచి వేయలేరన్నారు. వెంటనే ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి నియోజక వర్గ ఉపాధ్యక్షులు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, మండల కన్వీనర్ పెద్దపంగు సురేష్‌బాబు, అమరవరపు వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, పోలె వెంకటేశ్వర్లు, రాం శ్రీను, ఆదిమల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న తెలుగు సంవత్సరం పంచాంగం ఆవిష్కరణ

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నంబొట్ల ఫణికుమార్**

**నేరేడుచర్లటౌన్ మార్చి 17 (ప్రభాతవార్త)**



తెలుగు సంవత్సరం శ్రీశుభకృత నామ సంవత్సరం పంచాంగ ఆవిష్కరణను ఈనెల 19న ఉదయం 10గంటలకు మేళ్ళచెరువు శివాలయం, శ్రీకస్తూరి వెంకటేశ్వరశర్మల కళ్యాణ వేదికలో తెలంగాణ మతైక ఉద్యోగ అర్చక సంఘం,దూప దీప నైవేద్య అర్చక సంఘం, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యపేట జిల్లా అధ్యక్షులు అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ శుక్రవారం తెలిపారు. ఈ పంచాంగ ఆవిష్కరణకు ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయకమీషనర్ కె.మహేంద్రకుమార్ దూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ, తెలంగాణ మతైక ఉద్యోగ అర్చక సంఘం కోర్‌కమిటీ అద్యక్షులు పోతులపాటి రామలింగేశ్వరశర్మలతో పాటు బ్రాహ్మణ అర్చక సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారని, ప్రతి అర్చక బ్రాహ్మణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరోగ్యలక్ష్మి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**అడవిదేవులపల్లి మార్చి 17 (ప్రభాతవార్త)**



రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే ఆరోగ్యలక్ష్మి కార్యక్రమాన్ని గర్భిణీ, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నిపుణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్ర పరిధిలోని గోన్య తండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ సైదమ్మ స్వామి అధ్యక్షతన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా.నిపుణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో అందించే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఉపయోగించుకుంటే దీనివలన గర్భిణీలు రక్తహీనతకు గురికాకుండా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశవర్కర్ శాంతి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏవిఎన్.రెడ్డి గెలుపుపట్ల భాజపా హర్షం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త



హైద్రాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ బలపరిచిన అభ్యర్థి ఏవిఎన్. రెడ్డి ఘనవిజయం సాధించడం పట్ల హుజూర్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో స్వీట్స్ పంచుతూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏవిఎన్.రెడ్డి గెలుపు పట్ల హర్షం తెలియజేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో దేశంతో పాటు రాష్ట్రంలో కూడా భారతీయ జనతాపార్టీ గెలవడం ఖాయమన్నారు. అందుకు నిదర్శనమే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏవిఎన్.రెడ్డి ఘన విజయం సాధించమేనన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్‌టౌన్ అధ్యక్షులు ముసుకుల చంద్రారెడ్డి, మఠంపల్లి మండల అధ్యక్షులు దుండిగాల యల్లయ్య, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్‌గంధం సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధేనుమకొండ రామరాజు, చిత్తలూరి సోమయ్య, మంద వెంకటేశ్వర్లు, కొప్పుల శంభిరెడ్డి, శ్రీనాధ్, వీరబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

చిట్యాల రూరల్, మార్చి 17 ప్రభాతవార్త



మహిళా అభ్యున్నతి కోసం పాటుపడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటి ముట్టడికి పాల్పడిన బిజెపి నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్‌కుమార్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలు మహిళా లోకానికే అవమానకరమని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లిగయ్య మహిళలతో ధర్నా నిర్వహించి మీడియాతో మాట్లాడుతూ బిజెపి నాయకుల భార్యలకు కూడా ముద్దులు పెడతామంటే ఊరుకుంటారా... కానీ మాకు సంస్కారం అడ్డొస్తుందన్న మాటలను వక్రీకరించుకుని బిజెపి నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతోనే రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్న బిజెపి నాయకులు ఇకనైనా బుద్ధి తెచ్చుకుని మసులుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే ఇంటి ముట్టడి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని భేషరతుగా క్షమాపణ చెప్పి భవిష్యత్‌లో ఇలాంటి చర్యలకు పాల్పడబోమని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు

నల్లగొండ టౌన్, మార్చి 17 ప్రభాతవార్త



ఉమ్మడి రంగారెడ్డి-మహబూబ్‌నగర్- హైద్రాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఎవిఎన్‌రెడ్డి విజయం సాధించడం పట్ల శుక్రవారం బిజెపి శ్రేణులు పట్టణంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్థానిక గడియారం సెంటర్‌లో బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇది రాబోయే ఎన్నికలకు శుభసూచికమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, దాసోజు యాదగిరిచారి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, పాలకుర్తి రవిగౌడ్, మొరిశెట్టి నాగేశ్వరరావు, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, పోకల దశరథ, గడ్డం మహేష్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి, మార్చి17 ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండవదఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. మండలంలోని కుతుబిషాపురం గ్రామంలో శుక్రవారం ఆయన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న ఈకంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకునేవిధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో కంటిచూపుతో బాధపడేవారి కోసం ముందుచూపుతో ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని, మొదటిసారి కార్యక్రమం ఎంతో విజయవంతం అయ్యిందని ప్రస్తుతం రెండవ విడుత నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని ఆయన కోరారు. కంటి వెలుగు నిర్వహణకు అవసరమైన వసతులను పంచాయతీ అధికారులు కల్పించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి ఈకార్య క్రమం వద్దకు తీసుకొచ్చి పరీక్షలు చేయాలన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందిచడమే కాక ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వెలుగు కార్య క్రమం క్యాంపు జరిగేరోజు సిబ్బంది అంతా అక్కడే ఉండి ఏర్పాట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి పోరెడ్డి శైలజ రవీందర్‌రడ్డి, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, ఎంపిడివో వనజ, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణానాయక్, కుతుబిషాపురం గ్రామ సర్పంచు నల్లపాటి వీరమ్మ భాస్కర్‌గౌడ్, టిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి వక్కవంతుల పార్థసారధి, పంచాయతీ కార్యదరి సునీర్, కారింగుల సతీష్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఎమ్మెల్యే..సిపిఆర్ చేసిన గన్‌మెన్

గరిడేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త





మానవత్వం పరిమిళించింది....ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టింది....బాధ్యతాయుతమైన కర్తవ్యం అందించిన ఎమ్మెల్యే ....ఎమ్మెల్యే ప్రేరణతో గన్‌మెన్ చొరవ ఎట్టకేలకు ఒకరికి ప్రాణంపోసింది.....ఈసంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కుతుబిషాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి హుజుర్‌నగర్‌కు బయలుదేరారు. గరిడేపల్లికి వచ్చే దారిలో మర్రికుంట గ్రామానికి చెందిన ధరావత్ జక్కు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తు మూలమలుపు వద్ద నియంత్రణ తప్పి రోడ్డు పక్కన ఉన్న స్తంబాన్ని ఢీకొని పడిపోయాడు. రోడ్డుపై పడిపయిన జక్కుకు తీవ్రగాయాలు కావటంతో స్రృహ కోల్పోయాడు. అదే సమయంలో వస్తున్న ఎమ్మెల్యే సంఘటనను చూసి వెంటనే తన కాన్వాయిని ఆపి పడిపోయిన వ్యక్తి వద్దకు వెళ్లాడు. అప్పటికే అతనికి నాడి కొట్టుకోవటంలేదని తెలియటంతో వెంటనే ఎమ్మెల్యే తన గన్‌మెన్‌ను సిపిఆర్ చేయమని ప్రేరేపించడంతో గన్‌మెన్ శ్రీనునాయక్ ప్రమాదానికి గురైన వ్యక్తికి సిపిఆర్ చేశారు. ఎమ్మెల్యే చొరవతో ఆగకుండా రెండు మూడుసార్లు సిపిఆర్ చేయడంతో గాయపడిన వ్యక్తికి ఊపిరి అందింది. దీంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. వెంటనే 108ని రప్పించి క్షతగాత్రున్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో గుమికూడిన జనమంతా ఎమ్మెల్యే, గన్‌మెన్ చొరవను కొనియాడారు. ఆసమయంలో ఎమ్మెల్యే అటువైపుకు రాకుంటే అతని ప్రాణాలు దక్కేవి కావని అక్కడ ఉన్న జనం పేర్కొన్నారు. ఏది ఏమైతేనేమి ఎమ్మెల్యే మానవత్వం సమయస్ఫూర్తి, గన్‌మెన్ చొరవతో ఒకరికి ప్రాణం పోశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి గాయపడిన వ్యక్తికి మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.

## గడ్డిపల్లిలో ఆర్‌డివో ఆకస్మిక తనికీ

### ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దు - ఆర్డీవో

గరిడేపల్లి, మార్చి17 ప్రభాతవార్త



మండలంలోని గడ్డిపల్లిలో హుజుర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. గడ్డిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనికీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లగా తాళం వేసివుంది. దీంతో సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి రికార్డులను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులు కొంతమంది సంతకాలు చేయకపోవటంపై వివరాలు అడగగా బయోమెట్రిక్‌లో హాజరువేసి ప్రార్ధనకు వెళ్లినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. తరగతిగదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయుల బోధనపై, పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో ఎలాంటి శిక్షణ పొందుతున్నట్లు పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలని కోరారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, మార్చి 17 ప్రభాతవార్త



ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి యెల్ల శ్రీశైలం పేర్కొన్నారు. మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను గురించి వివరించారు. వ్యాధి దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా వచ్చే బ్యాక్టీరియా ఒకరి నుండి మరొకరికి వ్యాపించి టిబి జబ్బుగా మారుతుందన్నారు. పౌష్టికాహార లోపం వలన రోగనిరోధకశక్తి తగ్గి క్షయ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఈ సందర్భంగా 25 మందికి కళ్లె పరీక్షలు నిర్వహించి శాంపిల్స్ సేకరించారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, ఎఎన్ఎం పావని, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఆశా కార్యకర్తలు సుధారాణి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలు పంపిణీ చేయాలి

**- బెజ్జం సాయి**

దామరచర్ల మార్చి 17 ప్రభాతవార్త



మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ఎంపిటిసిల ఫోరంజిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ నిరుపేదలకు పట్టాల పంపిణీ కోసం 20 ఏళ్ల క్రితమే రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఉందని నేటివరకు అట్టి భూమి వృధాగా పడిఉందని ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికి పట్టాలు అందజేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలపై ఇప్పటికే అధికారపార్టీ నాయకులు కన్నేసి కబ్జాలు చేస్తున్నారని, సాక్షాత్తు మండలకేంద్రంలోనే విచ్చలవిడిగా కబ్జాల పర్వం అధికారులు ప్రభుత్వ భూమి కబ్జా కాకముందే అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని తహిసిల్దార్ జి.గణేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి చింతల మహేష్‌యాదవ్, మండల కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.

# వరి పోలాలను సందర్శించిన వ్యవసాయ విస్తరణ అధికారి వీరేష్

కేతేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :

గుడివాడ గ్రామంలోని రైతుల వరి పొలాలను శుక్రవారం రోజున మండల వ్యవసాయ అధికారి వీరేష్ సందర్శించడం జరిగింది. ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తమ యొక్క పొలాలలో నీరు నిలబడకుండా తగు కాలువలు తీసుకోవాలి. అలాగే పురుగు మందుల పిచికారి విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. కొన్ని వరిపొలాలో అగ్గి తెగులు గమనించటం జరిగింది. కండే ఆకారంలో మచ్చలు ఆకుల మీద గమనించినట్లయితే అది అగ్గి తెగులుగా గమనించి ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున స్ప్రే చేయాలి. కొన్ని వరి పొలాలలో కాండం కుళ్ళు తెగులు గమనించటం జరిగింది. నివారణకు వాలిడామైసిన్ 2యంఎల్/ఎల్ఐటి పిచికారి చేయాలి. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి. 2 గ్రా మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా రైతు సోదరులంతా తమ పరిధిలోని



వ్యవసాయ శాక అధికారులను సంప్రదించి వరి పొలంలో తగు నివారణ చర్యలు చేపట్టాలి. కార్యక్రమంలో రైతులు శ్రీను, నరేష్, శ్రవణ్, సూరయ్య, ఏఈఓ వీరేష్ మరియు యంఏఓ పురుషోత్తం పాల్గొన్నారు.

# గుడ్‌మార్నింగ్ చందుపట్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, మార్చి 17, ప్రభాతవార్త :

మండలంలోని చందుపట్ల గ్రామంలో పంచాయితీ సెక్రటరీ శంకర్ మరియు గ్రామ యువతతో కలిసి గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపం అధికంగా వుండటంతో సిబ్బందితో దగ్గరుండి పారిశుద్యపనులు చేయించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలు తనఖీ చేసి రికార్డులు పరిశీలించి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభను పరీక్షించి, వారివసతి ఏర్పాట్లు



పరిశీలించారు. తమ స్కూల్‌కి వ్యాయామ ఉపాధ్యాయున్ని ఏర్పాటు చేయాలని ఎంపిపికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ లక్ష్మి నారాయణ, కోటగిరి రాధాకృష్ణ, జిల్లా ప్రవీణ్, జిల్లా సంపత్, తాడ్వాయి శేఖర్, ఎర్ర దయాకర్, పుట్ట గోపాల్, పుట్టరాజు, కోటగిరి నాగరాజు, పుట్ట సందీప్, పంది సాగర్, నర్సింగ్, నరేష్, కొప్పు సందీప్, పెద్ది సందీప్, కొల్లు వివేక్, నర్సింగ్ నవీన్, బుడిగ మహేష్, రాచూరి వెంకన్న, గంగుల సైదులు, శివ, సంపత్, చరణ్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న విఓఎ ల ధర్నా

గుర్రంపోడ్, మార్చి 17, ప్రభాతవార్త :



గుర్రంపోడ్ మండల కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న వివోఏ ల ధర్నా శుక్రవారం రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా వివోఏ ల సంగం అధ్యక్షురాలు సల్వాది సైదమ్మ మాట్లాడుతూ గ్రామాలలో మహిళా సంఘాలు బలోపేతం చేయుటలో వివోఏల పాత్ర చాలా కీలకమైనదని శ్రమకు తగిన ఫలితం అందటం లేదని వాపోయారు. వివోఏ లకు కనీస వేతనం రూ. 26వేలు చేస్తూ ప్రభుత్వం ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పిస్తూ అర్హులైన వివోఏలకు సిసి ఇచ్చి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏలు రుద్ర లక్ష్మి, సునీత, యాదమ్మ, నాగమణి, వెంకన్న, యాదయ్య, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, మార్చి 17, ప్రభాతవార్త :

నకిరేకల్ పట్టణంలోని ఎర్రకుంట చెర్వులో ఈతకు వెళ్లి నిన్న ప్రమాదవశాత్తు మరణించిన నేలపట్ల సాత్విక్(10) బాలుడి మృతదేహానికి నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్వాతిక్ మరణం చాలా బాధాకరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ చెరువులు, కుంటలు పూర్తిగా నిండి ఉన్నాయి. కాబట్టి అక్కడ ఫెన్సింగ్ మరియు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుతో ప్రమాదాలను నియంత్రించవచ్చు. ముఖ్యంగా తల్లిదండ్రులు నా



యొక్క విజ్ఞప్తి వేసవి కాలం నేపథ్యంలో పిల్లలకి ఆఫ్ డే స్కూల్ ఉండగా వారికి సాయంత్రం వరకు విద్యకు సంబంధించే ప్రణాళికలను రూపొదించుకోవాలని తెలిపారు. పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలాంటి ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించాలని కోరారు. స్వాతిక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

# పిడుగుపాటుకు స్వల్ప ఆస్తి నష్టం

హుజూర్‌నగర్ మార్చి 17 ప్రభాతవార్త

మండలపరిధిలోని పీక్లానాయక్‌తండా గ్రామంలో శుక్రవారం ఉదయం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదే గ్రామానికి చెందిన లావుడ్య నాగులు తండ్రి సక్రియ ఇంటిపై పిడుగు పడింది. దీంతో స్లాబ్ కొంతమేర పెచ్చులూడిపోయి కొద్దిదూరం పగుళ్లు ఏర్పడి ఇంటిలో ఉన్న టివి, ఫ్రిజ్ ధ్వంసమయ్యాయి. పిడుగు శబ్దానికి ఇంటిలో వారు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయభ్రాంతులకు గురయ్యామన్నారు. సుమారు రూ. 50వేల నుండి రూ.60 వేల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని ఇంటి యజమాని తెలిపారు.



# రహదారిలో స్వచ్ఛందంగా గుంతలను పూడుస్తున్న మామిడాల యువకులు

తిప్పర్తి, మార్చి 17, ప్రభాతవార్త :



వాహనదారులు ఇబ్బందులు పడడం చూసి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకొని మామిడాల ఆటో రోడ్డు నుండి మామిడాల వరకు దాదాపు నాలుగు కిలోమీటర్లు కొత్తపెల్లి రవి ట్రాక్టర్స్ సహాయంతో రోడ్డు మీద ఉన్న గుంతలను పూడుస్తున్న మూడో వార్డు మెంబర్ గోనెకరుణాకర్ అన్నారు. కార్యక్రమంలో మరి లక్ష్మయ్య కొత్తపల్లి రవి జీవన్, శివ చందు కళ్యాణ్, చరణ్ తదితరులు గుంతలు లేకుండా చేయడం జరిగింది. ఈ ట్రాక్టర్ సహాయం చేసిన కేక రవికి ప్రత్యేకంగా గ్రామస్తులు అభినందిస్తున్నారు. నేను నిత్యం గ్రామ ప్రజల గురించి మరియు నలుగురికి ఉపయోగపడే విధంగా నావంతు సహాయం చేస్తాను ఈపని చేసిన నా స్నేహితులకు కూడా ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు. ఈ ఊరు నాకు ఏం చేసింది అనేదికాదు ఈ ఊరికి మనం ఏమి చేశాం అనేది ముఖ్యం అని గోనే కరుణాకర్ అన్నారు. గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన నాతోపాటు నా స్నేహితులు కలిసి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన అన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

గుర్రంపోడ్, మార్చి 17, ప్రభాతవార్త :

గుర్రంపోడ్ మండలం, తెరాటిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన సైదులు యాదవ్ ముత్యాలమ్మ పుత్రిక స్వప్న పుత్రుడు స్వాతిక్ యాదవ్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి, యూత్ అధ్యక్షులు కుప్ప పృద్విరాజ్, సర్పంచ్ జక్కల భాస్కర్, జిల్లా నాయకులు రామారావు, కాంగ్రెస్ మాజీ వైస్ ఎంపిపి వట్టేగోని యాదయ్య గౌడ్, అబ్బాస్, నాగరాజు, భాస్కర్, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి విజయం పట్ల హర్షం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 17:*



హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన , టీపీయూఎస్ ప్రతిపాదించిన అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి విజయం పట్ల టీపీయూఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా హాలియాలోని ఎమ్‌ఆర్‌సీ వద్ద జిల్లా టీపీయూఎస్ గౌరవ అధ్యక్షులు స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, సీనియర్ నాయకులు కరుమల దామోదర్‌రెడ్డి, రేపాక అశోక్, గాయకవాడ అక్కయ్యబాబు, చిట్టిమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలిః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 17:*



దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేదవాడికి స్పష్టమైన కంటిచూపు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా కంటి వెలుగు కార్యక్రమంలో ఏవిధంగా కంటి పరీక్షలు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు, నిర్వహించిన వారికి చికిత్సలు ఏవిధంగా అందుతున్నాయా, అపరేషన్లు, అవసరమైన వారు ఎంత మంది ఉన్నారు, అని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శిబిరంలోని సదుపాయాలు ఏవిధంగా ఉన్నాయే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కమీషనర్ వీరారెడ్డి, నల్లగొండ సుధాకర్, అన్నెపాక శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, రావులపాటి ఎల్లయ్య, రావుల సైదులు, సైదాచారి, మొగులయ్య, కళ్యాణ్, గంజి సాంబయ్యయ, మద్దిమడుగు కిషోర్, మోటమర్రి సురేందర్‌ఖరెడ్డి, అఖల్, కొరేపాక మారయ్య, డేవిడ్ రాజు, వహీదుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు జానారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 17:*

అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మగుడి ప్రారంభోత్సవంలో ఏఐసీసీ సభ్యులు, మాజీ సీఎల్‌పీ నేతకుందూరు జానారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహకులు జానారెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అలుగుల బ్రహ్మానందరెడ్డి, అలుగుల రమణారెడ్డి, కోట నాగిరెడ్డి, ఉడుతూరి కోటిరెడ్డి, కొక్కు సత్యం, కనకరాజు కొండలు, కనకరాజు చంద్రయ్య, కనకరాజు గోవిందు, వూర వెంకటయ్య, గార్లపాటి శేఖర్, గోవర్ధన్, యాదయ్య, కనకరాజు శ్రీను, కనకరాజు రవి, పల్లే శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే స్టిక్కర్లపై ఆంక్షలు ఉండవా...!

### ఎమ్మెల్యే స్టిక్కర్లతో చక్కర్లు కొడుతున్న బిఆర్ఎస్ నేతలు

### బిఆర్ఎస్ నేతల వాహనాలకు సైతం సైరన్ మోత

### ఎమ్మెల్యే స్టిక్కర్స్ దుర్వినియోగంపై చర్యలు శూన్యం

*చింతపల్లి,17మార్చి,ప్రభాతవార్త:*



పార్లమెంటు స్థాయిలో ఎగువ, దిగువ సభ ఎంపిలకు ,రాష్ట్ర శాసన సభ స్థాయిలో

ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలకు ఒక్కో సభ్యుడికి ఏటా మూడేసి విఐపి స్టిక్కర్లు కేటాయిస్తారు. ఏదైనా కారణంతో విఐపి స్టిక్కర్స్ పాడైతే వాటి స్థానంలో కొత్తవి కూడా అందజేస్తారు. ఈ స్టిక్కర్ల కారణంగా వారికి గుర్తింపు లభిస్తుంది. టోల్ గేట్లవద్ద సమయం వృధా కాకుండా డబ్బులు చెల్లించకుండా వెళ్లే వీలుతో ఉంటుంది. అలాంటి విఐపి స్టిక్కర్స్ చింతపల్లి మండలకేంద్రంలో కొందరు బిఆర్ఎస్ నేతలవల్ల దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో ప్రభాతవార్త ప్రత్యేక కథనం....

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ నాయక్‌కు కేటాయించిన ఎమ్మెల్యే విఐపి స్టిక్కర్స్‌ను చింతపల్లి మండల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,రియల్‌ఎస్టేట్ వ్యాపారులు తమ వాహనాన్ని వేసుకుని తామే ఎమ్మెల్యే అన్నంతగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నా కనీసం ప్రశ్నించేవారు కరువయ్యారు. చింతపల్లి మండలమే కాకుండా దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ జెడ్‌పిటిసిలకు మాత్రమే కాకుండా కొందరు బిఆర్ఎస్ నేతలకు కూడా ఎమ్మెల్యే స్టిక్కర్స్ ఇవ్వడంతో మండల కేంద్రంలో వారే విఐపిలుగా చలామణి అవుతూ దర్జా వెలగబెడుతున్నారని అధికారపార్టీకి చెందిన నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. ఎమ్మెల్యే విఐపి స్టిక్కర్స్ బిఆర్ఎస్ నేతల వాహనాలకు వేసుకోవడం ఒక ఎత్తైతే, వాటికి పోలీస్ సైరన్ పెట్టుకుని తిరగడం నియోజకవర్గ ప్రజలకు,ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పండటంలేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఒక శాసన సభ్యుడు అనుభవించే హోదాను కిందిస్థాయి ప్రజా ప్రతినిధులు ,పార్టీ నేతలు అనుభవిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐనా సదరు ఎమ్మెల్యే ఆ విషయాన్ని పట్టించుకోకుండా ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకల వాహనాలకు స్టిక్కర్స్ ఇచ్చి , అవి దుర్వినియోగం కావడానికి దోహదం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటిస్తున్నప్పుడు బందోబస్తు ఇవ్వాల్సిన పోలీస్ అధికారులు ఆయనకు ఎస్కార్ట్ నిర్వహిస్తుంటే నిబంధనలకు విరుద్దంగా ఎమ్మెల్యే స్టిక్కర్స్ పెట్టుకున్న బిఆర్ఎస్ నాయకలు సైరన్ పెట్టుకుని విఐపిలలా చలామణి అవుతున్నారనే విషయం జగమెరిగిన సత్యం.దీని కారణంగా పోలీస్ సిబ్బంది మొత్తం వీరి ఎస్కార్ట్‌కోసమే వెళుతున్నారని తెలుస్తోంది. చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతానికి సిబ్బంది కొరత ఉండగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటనలు ఏర్పాటు చేసినప్పుడు హైద్రాబాద్ నుండి బయలుదేరినప్పటినుండి పోలీస్ అధికారులు గంట ముందే రంగారెడ్డి సరిహద్దు (మాల్)లో పోలీస్ వాహనంతో ఎదురు చూడటం , దేవరకొండనుండి బయలుదేరే ముందు వెంకటంపేట గేటు వద్ద నుండి ఎస్కార్ట్ నిర్వహిస్తుంటారు.ఈ సమయంలో మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఫిర్యాదులు చేయడానికి వచ్చిన బాధితులకు స్టేషన్‌లో సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో అత్యవసర సమయంలో 100కాల్స్ చేసినా సమయానికి సిబ్బంది స్పందించకపోవడం షరా మామూలే అయ్యింది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు కూడా మౌనం వహించడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవరకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ఎమ్మెల్యే స్టిక్కర్ల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి చట్టాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**అసలే సిబ్బంది కొరత, ఆపై స్పెషల్ ఎస్కార్ట్...!**

**బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్**



చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత కారణంగా ప్రజా ప్రతినిధులు మండల పరిధిలో ఏమైనా కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు వివిధ సమస్యలతో ఫిర్యాదులు చేయడానికి వచ్చిన బాధితులకు స్టేషన్‌లో సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో అత్యవసర సమయంలో 100కు కాల్ చేసినా సమయాన్ని సిబ్బంది స్పందించకపోవడం, దీనికితోడు పెట్రోలింగ్ కూడా చేయడంలేదు. రాత్రి సమయంలో ఇద్దరు లేదా ముగ్గురు సిబ్బంది మాత్రమే పోలీస్ స్టేషన్‌లో ఉంటున్నారు. మొత్తం 27మంది సిబ్బందికి గాను ఎస్ఐ ఒకరు, హెడ్ కానిస్టేబుల్స్ 4గురికి ఇద్దరు ఉన్నారు. ఏఎస్ఐలు ఇద్దరికి ఒక్కరు కూడా లేరు. కానిస్టేబుల్స్ 20మందికి ముగ్గురు,హోంగార్డులు 6గురు వున్నారు.మొత్తం స్టేషన్ సిబ్బంది 12మంది ఉండగా అందులో ఒక రైటర్, ఒకరు కోర్టు విధులకు వెళ్తారు. జిల్లా పోలీస్ అధికారులు స్పందించి స్టేషన్‌లో సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేయాలి,అదేవిదంగా బిఆర్ఎస్ నేతలకు ఇస్తున్న ఎస్కార్ట్ తొలగించాలి.

**బిఆర్ఎస్ నేతలంతా విఐపిలేనా**

**చింతపల్లి ఎంపిటిసి నల్లవెల్లి సదానందం**



నిబందనలకు విరుద్దంగా ఎమ్మెల్యే స్టిక్కర్స్ పెట్టుకున్న బిఆర్ఎస్ నాయకులు సైరన్ పెట్టుకుని విఐపిలా చలామణి అవుతున్నారు. జెడ్‌పిటిసిలకు ,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు , అధికార ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే స్టిక్కర్స్ ఇవ్వడం ఎమిటో అర్థం కావడంలేదు.మండల కేంద్రంలో అధికారులు బిఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతూ అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పటం ఖాయం.

## బిఎస్‌పి నాయకులను అరెస్ట్ చేయడం సరైంది కాదు: డాక్టర్ రాజు

*మిర్యాలగూడ క్రైం, మార్చి 17 ప్రభాతవార్త*



బిఎస్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సహా జిలా ్లలో ్ల బిఎస్‌పి నాయకులను అరెస్ ్ట చేయడం అప్రజాసా ్వమికమని రాష్ర ్ట కార్యదర్శి, సామాజికవేత ్త డాక్ ్టర్ జాడి రాజు అన్నారు. టిఎస్‌పి ముట ్టడికి బయల్దేరిన నాయకుల అరెస్ ్టను తీవ్రంగా ఖండించారు. అనంతరం అయన మాటా ్లడుతూ ప్రభుత ్వ ఉద్యోగం కోసం లక్షలాది మంది నిరుద్యోగులు అహో రాత్రులు కష ్టపడి చదువుతున్న తరుణంలో సంస ్థ ఉద్యోగులు ప్రశ్నాపత్రం లీక్ చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే బాధ్యులను ససె ్పండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి అని ప్రకటించిన పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారన్నారు. ఇప ్పటికైనా ప్రభుత ్వం తమ తప్పు తెలుసుకొని బిఎస్‌పి నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాగేశ ్వర్‌రావు, కోటేష్, విశ ్వనాథ్, శ్రీదేవి, స ్వప ్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ కొట్లాడని విద్యార్థుల నిరసన

*మిర్యాలగూడ రూరల్, మార్చి 17 ప్రభాతవార్త*

ప్రిని ్సపల్ కొటా ్టడని అగ్రహిసూ ్త విద్యార్ ్థులు నిరసన ప్రదర్శన శుక్రవారం చేశారు. విద్యార్ ్థులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన బాలుర గురుకుల కళాశాల విద్యార్ ్థులు స ్టడీహాల్‌కు రాకుండా డార్మెటరి గదుల్లో ్ల కూరో ్చని చదువుతున్నారు. దీంతో అగ్రహించిన ప్రిని ్సపల్ సుధాకర్, అధ్యాకుల సమక్షంలోకి రాకుండా గదుల్లో ్ల ఉంటారా అంటూ ఇంటర్ సెకండియర్ విద్యార్ ్థులపై బెత ్తంతో విచక్షణ రహితంగా కొటి ్ట గాయపరా ్చడు. గదుల్లో ్ల ప్రశాంతంగా కూరు ్చని చదువుతున్న తమను కొట ్టడంతో అరుగురు విద్యార్ ్థులు గాయపడా ్డరని అగ్రహించిన విద్యార్ ్థులు ప్రిని ్సపల్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా చేశారు. విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్ఐ నరి ్సంహులు, ఎంఇఓ బాలాజీనాయక్‌లు విద్యార్ ్థులకు నచ ్చ చెపా ్పరు.



# ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు

త్రిపురారం, మార్చి 17 ప్రభాతవార్త



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..మండలంలోని పెద్దదేవులపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు విద్యాబోధన చేసి చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎంఇఒ బాలాజీనాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక విద్యా దశ నుండే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొనివాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ ఠాగూర్ బాలరాణిబాయితో కలిసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఎంపిటిసి అంబటి సోమయ్య, ప్రధానోపాధ్యాయులు పంతులునాయక్, నాయకులు అంబటి సోమయ్య, రాజారాంసింగ్, ఉపాధ్యాయులు కిశోర్‌నాయక్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్ పరీక్షల్లో 22 మంది గైర్హాజర్:**

త్రిపురారం మండలంలోని కంపసాగర్ అదర్శ పాఠశాల పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మొదటి పేపర్లో 22 మంది గైర్హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ బూర్గు నిర్మల తెలిపారు. శుక్రవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ ఒకటి పేపర్‌కు 312 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 230 మంది మాత్రమే హాజరైనట్లు తెలిపారు.

## ఏవిఎన్ రెడ్డి విజయం పట్ల బిజెపి సంబరాలు

చింతపల్లి,17మార్చి,ప్రభాతవార్త:



బిజెపి బలపరిచిన రంగారెడ్డి, మహబూబ్‌నగర్,హైద్రాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎవిఎన్ రెడ్డి విజయం సాధించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ చింతపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణి చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.అనంతరం బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నేతృత్వంలో 317జివోకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలితమే ఈ విజయం అని, ఉపాధ్యాయలకు ధన్యవాదాలు తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మెడలు వంచాలంటే బిజెపి వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. అవినీతి, బంధుప్రీతి, నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని,అన్నివర్గాల ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. ఎవిఎన్‌రెడ్డి విజయం అందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్, స్థానిక బూత్ అధ్యక్షులు మోరా వెంకటరమణ, రపర్తి సతీష్, కుందేళ్ల చెన్నయ్య, నేతల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజితో నిరుద్యోగుల్లో గందరగోళం

### యేకుల సురేష్

కొండమల్లేపల్లి,17మార్చి, ప్రభాతవార్త:



రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ నిర్వహించే ఉన్నత ఉద్యోగ పరీక్ష పేపర్లు లీక్ కావడంతో ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత ఉద్యోగ నియామకాలపట్ల తీవ్ర ఆంధోళనలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు. గత కొద్దిరోజుల క్రితం రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పరీక్ష పేపర్లు లీక్ అయ్యిందన్న విషయం తెలిసి రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని,ఇలాంటి సంఘటనలు రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో జరగటం ధారుణమన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పరీక్షల్లో తమ ప్రతిభచాటి ఉద్యోగం సాధించాలని ఎన్నో ఇబ్బందులకు ఓర్చి చదివిన చదవు, కన్న కలలు అడియాశలు అయ్యాయని అన్నారు. వారికి తక్షణం న్యాయం చేయాలని, లీకేజికి పాల్పడినవారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని, అదేవిదంగా ఈ ఘటనకు సహకరించిన వారికి కఠినశిక్ష అమలు పర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతిభ కల యువతకు ఉద్యోగం కల్పించాలని కోరారు.

## టిఎస్‌పిఎస్‌సి ని వెంటనే రద్దు చేయాలి

### రమావత్ రమేష్ నాయక్

కొండమల్లేపల్లి,17మార్చి, ప్రభాతవార్త:



ఎంతో మంది విద్యార్థులు తమ జీవితాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణలో ఇవాళ లీకులు , స్కాములు,స్కీములతో రాజరిక పాలన నడుస్తోందని బహుజన సమాజ్‌వాది పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్ర కృష్ణ,అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం బిఎస్పీ దేవరకొండ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో టిఎస్‌పిఎస్‌సి ని రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలు లీకయ్యాయని తెలిసిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరీక్షలు రద్దుచేయాలని, లేనిపక్షంలో 48గంటలలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారని , అన్నట్లుగానే ఆయన నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. నిరాహార దీక్ష చేస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు.కాగా వారి దీక్షకు స్పందించిన ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అన్ని పరీక్షలు రద్దు చేయడం జరిగిందని ,ఇది బిఎస్పీ సాధించిన విజయం అన్నారు.పేపర్ లీక్‌కు కారణమైన చైర్మన్‌ను బర్తరఫ్ చేసి , సిబిఐ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణలో నిరుద్యోగులు నిరాశపడవద్దని, బహుజనుల రాజ్యం వచ్చిన తరువాత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం 10లక్షల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. చేతగాని ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపి బిఎస్పీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా కన్వీనర్‌లు సహని, కొండ లలిత, నియోజకవర్గం ప్రకాష్, మండల అధ్యక్షులు కొట్టే శ్రీరాములు, పట్టణ అధ్యక్షులు అట్టికేశ్వరం దయాకర్,మీడియా ఇంచార్జ్ పేర్ల మహేష్, నాయకులు ఎర్ర యాదయ్య, కూరా శ్రీకాంత్, ఇమ్రాన్‌ఖాన్, అంకురి శ్రావణ్, మాతంగి జాన్; అంకూరి వంశి, మంగు నాయక్, బీమా నాయక్, రవి నాయక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల పట్టాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం

దేవరకొండ,17మార్చి,ప్రభాతవార్త:

పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించడమే ముఖ్య మంత్రి కెసిఆర్ లక్ష్యం అని , దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాలకు చెందిన లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కేదక్కిందని అన్నారు పెరిగిన సంపద పేద ప్రజలకు అందించాలన్న కెసిఆర్ లక్ష్యం అని అన్నారు. 58 జివోతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యకక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటయ్య, చిత్రం ప్రదీప్, వస్కుల కాశయ్య, బొడ్డుపల్లి కృష్ణ, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లు చేస్తే ఉపేక్షించేది లేదు

### ఏపిడి శైలజ

### ప్రజావేదికలో బయటపడ్డ అక్రమాలు

చందంపేట,17మార్చి,ప్రభాతవార్త:



జాతీయ గ్రామీణ ఉపాది పథకంలో ఏ చిన్న పొరపాటు చేసినా ఉపేక్షించేది లేదని ఏపిడి శైలజ అన్నారు.రూ. 18.40 కోట్ల వ్యయంతో 12వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఈ నెల 5నుండి గ్రామాలలో సామాజిక బృందం సేకరించిన వివరాలను ప్రజావేదిక ముందు ఉంచగా అక్రమాల పుట్ట బయటపడింది.అభివృద్ధి పనులు చేయకుండానే చేసినట్లు, మొక్కలు నాటకుండానే నాటినట్లు, కూలీలకు పని కల్పించకుండానే హాజరు వేయడం, తక్కువ పనిచేసి ఎక్కువ చూపడం తదితర అక్రమాలు బయటపడటంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిదంగ్గా గొర్రెలు,మేకల షెడ్డుల మంజూరుకోసం త్వరితగతిన నిధులు మంజూరు చేయిస్తామంటూ తమ వద్ద నుండి ఉపాధి హామి టిఏ డబ్బులు వసూలు చేశారని 10 గ్రామాల రైతులు గోడు వెల్లబోసుకున్నారు.అంతేకాకుండా ఇప్పటివరకు నిధులు రాకపోగా ,7గురు రైతులకు సంబందించిన షెడ్ల నిధులు ఇతర గ్రామాలకు మళ్లించారని వారు ఆరోపించారు. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో అమ్రూస్‌మేన్,మహ్మద్ గౌరి,జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఫయాజ్‌యొద్దిన్, ఎంపిపి పార్వతి, క్లస్టర్ ఏపివో రవీందర్, ఎంపిడివో రాములు నాయక్ అధికారులు అజయ్,గంగరాజు,వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షురాలిగా సుమతి

చండూరు,17మార్చి,ప్రభాతవార్త:



భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా మహిళ అధ్యక్షురాలిగా గుడిపల్లి సుమతి నియమితులయ్యారు. చండూరు మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన గుడిపల్లి సుమతిని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా మహిళ అధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఆయన శుక్రవారం సుమతికి నియామక పత్రం అంజేశారు. ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షురాలిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్‌కు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి పువ్వల వెంకట్‌సింగ్ ,జిల్లా అధ్యక్షుడు జెల్లా నరసింహకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాలకు మేరకు నడుచుకుంటూ నల్లగొండ జిల్లాలో వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి కృషి చేస్తానని , త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా విభాగం నూతన కార్యవర్గాల ఏర్పాటుకు కృషి చేస్తానని సుమతి తెలిపారు.

## ఫార్మా పనులు నిలిపివేయాలి

చండూరు/గట్టుప్పల్: 17మార్చి,ప్రభాతవార్త:

గట్టుప్పల్ గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు నిలిపివేయాలని,లేదంటే మంత్రి కెటిఆర్‌ను మరోసారి కలిసి పనులు ఆపించాలని కోరుతామని మండల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం ఒక ప్రకటనలో తెలిపారు.ఫార్మా కంపెనీ పనులు నిలిపివేయాలని గత 6సంవత్సరాలుగా ఉధ్యమాలు చేపడుతన్నామని, ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారని, కాగా కలెక్టర్ ఆదేశాలను హైకోర్టు నిలిపివేయడంతో కాంతి ఫార్మా కంపెనీ తిరిగి పనులు చేపడుతున్నారని అన్నారు. ఈ విషయంపై మంత్రి కెటిఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా అన్ని పక్షాలతో ఉధ్యమిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ముత్తిరెడ్డి, మాదగాని రమాశంకర్ , జైగౌడ నియోజకవర్గ ఇంచార్జ్ రాయల్ గౌడ్,పిట్ట కృష్ణ, లింగస్వామి, పగిళ్ల శివ తదితరలు పాల్గొన్నారు.

## అన్ని అర్హతలు ఉన్న రఘునాధపురాన్ని మండలంగా ప్రకటించాలి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదలచేయాలని కోరుతు శుక్రవారం 220వ రోజు చుట్టుఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. చల్లురిచిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, కటకం పెద్ద వెంకటేశం, పిడుగు మహేష్, కటకం నగేష్, కటకం గణేష్, గోట్టిపాముల శ్రీనివాస్, కొన్న పోచయ్య, చక్రాల కృష్ణమూర్తి, గుర్రం సిద్దిరాములు, లెల్లెపటి పాపిరెడ్డి, లెల్లపాటి నర్సి రెడ్డి, ఎలంగందుల శ్రీనివాస్, బల్ల నరహరి, ఎస్‌కే.హుసేన్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం, అఖిలపక్ష నాయకులు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు గడువు పెంపు

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక గిరిజన వెనుకబడిన తరగతుల మైనారిటీ సాధారణ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో 5వ తరగతి ప్రవేశాల కోసం గడువు తేదీని మార్చి 16 నుండి 20వ తేదీ వరకు పొడిగించినట్లు రాజాపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ ఆన్లైన్‌లో కూడా దరఖాస్తులు చేసుకోవచ్చుని, ఏప్రిల్ 23వ తేదీన పరీక్ష నిర్వహించబడుతుందన్నారు.

## నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించిన మార్త మాధురి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మార్త జగదీశ్వర్ గుప్త జయశ్రీల చిన్న కుమార్తె మార్త మాధురి నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకును సాధించి రాజాపేటకు రాష్ట్రంలో గుర్తింపు తెచ్చేలా చేశారు. 14వేల ర్యాంకు సాధించిన మాధురి తన తాత మార్త వాసుదేవ్ లక్ష్య సాధన అయిన ప్రజా సేవ కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. మాధురిని ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు, పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

## రాజాపేటలో పాడి పశువులకు పౌష్టికాహార దాన కేంద్రం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పాడి పశువులకు పౌష్టికాహార దాన విక్రయ కేంద్రాన్ని అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల పాడి రైతులు అన్నారు. శుక్రవారం రాజాపేట మండలం కేంద్రంలో ఎస్ఎల్ఎన్ఎస్ పాడి పశువుల దాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మమండల పాడి రైతులు మాట్లాడుతూ.. పౌష్టికాహారమైన పాడి పశువులకు అందిస్తే పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. అందుబాటులో ఏర్పాటు చేసిన పాడి పశువుల దాన విక్రయ కేంద్రాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని కోరారు.

## రెండు బైకులు డీ నలుగురికి గాయాలు

నూతనకల్, మార్చి 17, ప్రభాతవార్త: నూతనకల్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో రెండు బైకులు ఢీ కొని నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నూతనకల్ గ్రామానికి చెందిన వంశీ శ్రవణ్‌కుమార్ బోరింగ్ తండా నుండి తానంచెర్లకు వెళ్తున్న బానోత్ వెంకన్న ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## జంతర్ మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

పెద్దవూర, మార్చి 17 ప్రభాతవార్త:

బీసీ డిమాండ్ల సాధనకై ఈనెల 28న జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ధరా ్న నిర్వహిస్తున్నట్లు బీసీ యువజన సంఘం రా ష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ తెలిపారు. దేశంలో 62శాతం జనాభా కలిగిన బీసీలకు ఒక మంత్రిత్వశాఖ లేకపోవడం శోచనీయమన్నారు. బీసీలను కేంద్ర ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని బీసీల సంక్షేమం పట్ల ఎటువంటి ప్రేమ లేకుండా ఎంగిలి మెతుకులు విదిల్చినట్లుగా సవతి తల్లిప్రేమ చూపిస్తునా ్నయని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకై అన్ని రంగాలలో బీసీ వాటాకై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే మహిళా బిల్లు ఆమోదించాలని లేని పక్షంలో బీసీ మహిళలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే సార ్వత్రిక ఎన్నికల్లో బిజెపికి బీసీల సత్తా ఎందో చూపిస్తామని హెచ్చరించారు.

## నియోజకవర్గ మైనార్టీల విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

పెద్దవూర, మార్చి 17 ప్రభాతవార్త:

నేడు పెద్దవూర మండల కేంద్రంలోని న్యూకిడ్స్ ఉన ్నత పాఠశాలలో జరిగే నాగార్జునసాగర్ నియోజకవర ్గ బిఆర్ఎస్ అనుబంధ మైనార్టీల విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.బషీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మసీదులలో పనిచేసే మౌలానా మోజం ఇమాంలకు వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రతి రంజాన్ పండుగకు మసీదుల మరమ్మతులకు 50వేలు కెటాయించాలని అర్హులైన ముస్ ్లం మైనారీ ్టలకు ఇందు ్లు, ఇంటి స్థలాలు కెటాయించాలని కోరారు. కార్పోరేషన్ నిధులు 50 యూనిట్లు కెటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ మండలాధ్యక్షులు హైమద్ అలీ, జిల్లా నాయకులు ఎస్‌కె. అబ్బాస్, మస్తాన్, గౌస్మియా హబీసాబ్, చాందు పాషా, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న వరిపంటలను పరిశీలించిన నాయకులు

వేములపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:

వేములపల్లి మండలం మొల్కపట ్నం గ్రామంలో అకాల వర్షాలతో ఆగమైన పంట పొలాలను వేములపల్లి మండల రైతు సంఘం అధ్యక్షుడు వల్లమల్ల ఎల్లయ్య రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడిన రైతుకు తీరా పంట చేతికి వచ్చే సమయానికి ఏదో ఒక ప్రకృతి వైపరీత్యం రావడం పంటలు దెబ్బతినడం ప్రతిసారి జరుగుతుందన్నారు. దీంతో పంట దిగుబడి తగ్గే పరిస్థితి దాపురించిందని రైతులు సాగుకోసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం కింద పరిగణించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వడ్డగాని సైదులు, చిలకల సైదులు, సావిత్రమ ్మ, గోపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం

మాడ్గులపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శాకీరాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వేములపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:

మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ నేతృత్వంలో కొనసాగుతున ్న సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. మొల్కపట్నం గ్రామానికి చెందిన మామిడి రోశయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు యువనేత నల్లమోతు సిద్దార్థ ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని అంత్యక్రియలకు హాజరైన బంధువులకు అవసరమైన భోజన సదుపాయాలు కల్పించారు.

## ఎమ్మెల్సీ ఎన్నిక పట్ల హర్షం

మోత్కూరు ప్రభాతవార్త:

మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఏవిఎన్‌రెడ్డి విజయం సాధించడం పట్ల మోత్కూర్ మున్సిపల్ శాఖ హర్షం వెలిబుచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో ఏర్పడుతుందని అనడానికి ఇది ఒక నిదర్శనం అని పట్టభద్రలైన మేధావుల ఎన్నికల్లో బీజేపీని గెలిపించడం గొప్ప శుభ సూచకమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఉపాధ్యాక్షులు భయ్యాని చంద్రశేకర్, రైల్వే కోడ్ నెంబర్ కొనతం నాగార్జునరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యాని రాజు, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, అంజయ్య, శ్రీను, రాము, తిరుమలేష్, టంగుటూరి కృష్ణ యాదవ్, వెంకన్న, రాధారపు మల్లేశం, మధు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాష్, శ్రీను, మాసిరెడ్డి సింహాద్రి, మురారి శెట్టి అనిల్, సొల్లేటి నరేష్, దోర్నాల హరీష్, రాజు, సతీష్ హర్షం వ్యక్తం చేశారు.

## టిఎస్‌పి ఎస్సీ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

-గుండు వెంకటనర్సు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి



మోత్కూరు ప్రభాతవార్త:

అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ ప్రశ్న పత్రాల లికేజిలో టీఎస్ పీఎస్సీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురుచూస్తూ హాస్టల్‌లలో ఉంటూ కోచింగ్‌లకు లక్షలు ఖర్చు చేస్తూ నానా ఇబ్బందులు పడ్డ నిరుద్యోగులకు ఈ ఘటన నష్టం కలిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. విచారణ కోసం ఏర్పాటు చేయబడ్డ సిట్ ఎనిమిది మంది నిందితులను రిమాండ్‌కు పంపడంతోనే సరిపెట్టకుండా, నియామకాల విషయంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం టీఎస్ పీఎస్సీ చైర్మన్, కార్యదర్శి మొత్తం సభ్యులు, లీకైన పేపర్ పరీక్షలను రద్దు చేసి, మళ్ళీ పరీక్షలు నిర్వహించాలని కోరారు. డిపార్టుఎంట్ వ్యవహారాల పరీక్ష పేపర్లు కీలకమైన పాస్వర్డ్ కమిషన్ లేదా చైర్మన్, సెక్రటరికు మాత్రం తెలుస్తాయని, రహస్య విభాగాలలోకి ఇతర సెక్షన్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఈ అక్రమాలకు పాల్పడిన నిందితులను ఎంతటి వారైనా కఠినంగా, శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## జూలై మొదటి వారంలోగా భక్తులకు అందుబాటులో నెట్‌వర్క్ అర్చి బ్రిడ్జి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు కొండపైకి వెళ్లేందుకు మరొక అద్భుత నిర్మాణంతో భక్తులకు అందుబాటులో నెట్వర్క్ బ్రిడ్జి రానుంది. జూలై మొదటి వారంలోగా భక్తులు వినియోగించుకునేందుకు ప్రారంభం కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. అందుకోసం లండన్ దేశం నుండి విడిభాగాలు కూడా దిగుమతి అయ్యాయి. శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు కొండపైకి నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో ముందుగా ప్రణాళికలో ఉన్న రూ.69కోట్ల అంచనాతో ఈ బ్రిడ్జి నిర్మాణం వేగంగా చేపడుతున్నారు. ఇప్పటికే 90% పనులు దాదాపు పూర్తి కావచ్చాయని చెబుతున్నారు. త్వరలో ఎంట్రీ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానుండగా ఇప్పటికే ఎగ్జిట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి భక్తులకు అందుబాటులోకి వచ్చిందని అధికారులు చెప్పారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించిన కేసీఆర్

డిండి, మార్చి 17 ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణను ప్రకటిస్తే అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణను దివాళా తీయించిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ విమర్శించారు. హాత్‌సేహాత్ జోడో యాత్రలో భాగంగా ఆయన శుక్రవారం మండలంలోని బొల్లనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దాక్యాతండాలో గడపగడపకు హాథ్ సే హాత్ యాత్రను చేపట్టారు. ఈసందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డనాడు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ నేడు రాష్ట్రం ఇవాళ ఎవరిపాలైందో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోలను ఈ యాత్రలో ఆలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నేడు తెలంగాణలో గ్రూప్స్ పరీక్షల పేపర్లను లీక్ చేసి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ఎవరి చేతిలో పెడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకోండని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లు లేని ప్రతీ పేదవాడికి కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఖాళీగాఉన్న లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పేద రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని హామీఇచ్చారు. ఉద్యోగులను, నిరుద్యోగులను, యువతను మోసం చేసిన కెసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో మంచి గుణపాఠం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పిసిసి మాజీ అధికారప్రతినిధి ఎంఏ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, డిండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాణిక్యమ్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ లక్పతి నాయక్, ప్రతాప్ నగర్ సర్పంచి జరుపుల లక్ష్మీతిరుపతనాయక్, ముడావత్ భీముడు, పున్న దినేష్ పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగం

దేవరకొండ,17మార్చి,ప్రభాతవార్త:

2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అధికార దుర్వినియోగానికి పాల్పడిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆరోపించారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటాచేసిన రమావత్ పవిత్రను ఎన్నికైనట్లు ప్రకటించగా, తప్పుడు వయసు ధృవీకర పత్రంతో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని చందంపేట మండలం కాంగ్రెస్ పార్టీ జెడ్‌పిటిసి అభ్యర్థి నేనావత్ బుజ్జి అప్పట్లో సివిల్ కోర్టును ఆశ్రయించారని , కోర్టులో బుజువు కావడంతో రమావత్ పవిత్రను అనర్హురాలిగా తీర్పు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బుజ్జిని జెడ్‌పిటిసిగా కొనసాగడానికి అర్హులుగా తీర్పు వెలువడిందని అన్నారు. చివరికి న్యాయం గెలిచిందని, గత 2నెలల క్రితం నేనావత్ పవిత్ర రాజీనామా చేసిందన్నారు. న్యాయం ధర్మం తప్పకుండా గెలుస్తాయని, న్యాయస్థానాలమీద నమ్మకం ఉందన్నారు. బిఆర్ఎస్ అధికార దుర్వినియోగం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు పలు చోట్ల అన్యాయం జరిగిందన్నారు. అధికార అహంకారంతో ప్రవర్తిస్తే వినాశనం తప్పదని, న్యాయం గెలుస్తుందని ముందుముందు కాంగ్రెస్‌దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు న్యాయం పక్షాన ఉంటారని రానున్న ఎన్నికలో కాంగ్రెస్ విజయం తథ్యం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు సిరాజ్‌ఖాన్, చందంపేట జెడ్‌పిటిసి నేనావత్ బుజ్జి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుల రహిత వ్యవసాయం చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం డాక్టర్ కిరణ్‌కుమార్**

కట్టంగూర్, మార్చి 17 ప్రభాతవార్త

పండ్లతోటల రైతులు విపరీతమైన క్రిమిసంహారక మందులను వాడి తద్వారా మనుషులకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఎక్స్‌టెన్షన్,డీన్ ఆఫ్ హార్టికల్చర్ డైరెక్టర్ డాక్టర్ అడప కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అయిటిపాముల గ్రామంనందు నకిరేకల్ ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో పండ్లతోటలు, కూరగాయల రైతులకు జరిగిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు పండ్లతోటలకు క్రిమిసంహారక మందులను వాడకుండా కేవలం లింగాకర్షణ బుట్టలు పెడుతూ పంటను పురుగులు రాకుండా నివారిస్తే పురుగుల మందులను వాడాల్సిన అవసరంలేదన్నారు. ఈ సందర్భంగా దాదాపు 50 మంది ఎస్సీ రైతులకు లింగాకర్షణ బుట్టలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, కొండమల్లేపల్లి ఉద్యానశాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ రాజగౌడ్, నకిరేకల్ ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్, వ్యవసాయాధికారి ఎం.సరిత, పిరమోన్ కెమికల్స్ హెడ్ రఘునాథ్, ఎటిజిసి డైరెక్టర్ శశిధర్, సంహిత గ్రాఫ్ కేర్ మేనేజర్ కునెరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కట్టంగూర్

## యాదగిరిగుట్టలో బీర్ల ఫౌండేషన్ సాయం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో మున్సిపాలిటీ 3వ వార్డులో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన ఎల్లయ్య కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య శుక్రవారం కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సహాయంగా 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్‌కుమార్, బూడిద ఐలయ్య, బూడిద అంజయ్య, గోపి నాగరాజు, మోత్కుపల్లి రాము, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, బూడిద మధు, సుధాగాని రాజు, జంగ నాగేష్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

మోత్కూరు, ప్రభాతవార్త :

రాజ్యాంగంలో తప్పు చేసిన వారు, ఎంతటి వారైనా ముఖ్యమంత్రి బిడ్డ అయినా సరే తప్పు చేసినట్లు నిరూపణ జరిగితే శిక్ష అనుభవించక తప్పదని భారతీయ జనతా పార్టీ నాయకులు, జాతీయ రైల్వే బోర్డు మెంబర్ కొంతం నాగార్జునరెడ్డి, బిజెపి యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్ అన్నారు. మోత్కూరులో విలేకర్లతో మాట్లాడుతూ .. పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆశలను అడి ఆశలు చేస్తూ తెలంగాణ పరువును మట్టిలో కలిపే విధంగా ఒక మహిళా రాజ్యాంగం ద్వారా పదవులను అనుభవిస్తూ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటూ రాష్ట్ర పరువు తీస్తుందని విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల తెలంగాణగా మారుస్తూ రాష్ట్రంలో దివాళా తీయించుతూ కుటుంబసభ్యులకు వంత పాడుతూ ప్రజావ్యతిరేక పాలన చేస్తున్న బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలో రానున్నాయని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో విచారణకు పూర్తిగా సహకారం అందిస్తామని టీవీల ముందు, పత్రికల ముందు మాట్లాడి ఢిల్లీలో అధికారులు విచారణకు పిలవగానే మతి తప్పిన మాటలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. కవితను అరెస్టు చేస్తే తెలంగాణలో ఆందోళన కార్యక్రమాలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునివ్వడం సిగ్గుచేటు అని అన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు మండలం పొలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు ఇష్టమైన దిక్సూచిలకు అనుగుణంగా భవిష్యత్‌లో తాము సాధించే లక్ష్యాల దిశగా ఇప్పటి నుండే తమ అధికారిక అక్షర బాటను ఏర్పరుచుకొనుటకు ఒక్కొక్కరుగా తమ విధులను బోధనా, బోధనేతర ఉపాధ్యాయులుగా, జిల్లా కలెక్టర్, డిఇఒ, ఎంఈఓ, హెడ్మాస్టర్‌తో పాటు వివిధ రకాల రాజకీయ నాయకుల పాత్రలను చక్కగా నిర్వర్తించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్‌గా కే.కావేరి, విద్యాశాఖ మంత్రిగా డి.వాణి, జిల్లా విద్యాధికారిగా పి.దివ్య, మండల వివిధ రకాల సబ్జెక్టులకు టీచర్లుగా తమ పాత్రలకు నిర్వర్తించారు.

## నేడు స్వస్థలంలోనే లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌భానురెడ్డి అంత్యక్రియలు



బొమ్మలరామరం, ప్రభాతవార్త :

దేశం కోసం ప్రాణాన్ని అర్పించిన సైనికాధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భానురెడ్డి అంత్యక్రియలు తన స్వగ్రామం బొమ్మలరామరంలో నేడు జరుగుతాయని వారి తండ్రి ఉప్పల నర్సింహారెడ్డి తెలిపారు. బొమ్మల రామరం గ్రామ, మండల యువకులు, ప్రజలు వారి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ నేడు ఉదయం 9 గంటలకు రంగాపురం ఎబిల్ నుండి ర్యాలీగా వచ్చి అంత్యక్రియలకు రావాలని మండల నాయకులకు పిలుపునిచ్చారు.

## వలిగొండ గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల అవినీతి ఆరోపణలపై విచారణ



వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ గ్రామపంచాయితీలో నిదుల అవినీతి జరిగిందని యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన బర్మ శ్రీధర్, పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా శుక్రవారం జిల్లా అధికారి డివిజనల్ పంచాయితీ అధికారి సాధనను విచారణకు ఆదేశించారు. ఆమె స్థానిక గ్రామపంచాయితీలో రికార్డులను పరిశీలించారు. వీదిలైట్లు, నీటిసరఫరా బోర్ మోటర్స్, వన నర్సరీ, పల్లె ప్రకృతి, 30 రోజుల పనిలో డోజర్ పనులు వంటి అభివృద్ధి పనులపై మొత్తం రూ.6,66,21,853 పై ఆర్‌టీ ద్వారా నివేదిక అడుగగా ఎంపీ ప్రకారం రూ.3కోట్లు మాత్రమే చూపించడం. వంటి అనేక రికార్డులను పరిశీలించి, నివేదికను, రికార్డులను సీజ్ చేసి జిల్లా అధికారికి సమర్పించడం జరిగిందని, అనంతరం ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## గాయపడిన గీతకార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

వలిగొండ ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడ పరకాల సత్యనారాయణ గీత వృత్తిలో రోజువారిగా తాటి చెట్టును ఎక్కడంతో కాలుజారి కింద వడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గౌడ్, గాజుల ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశం గౌడ్, కార్యదర్శి పలుసం స్వామి గౌడ్ కోరారు.

# లెఫ్టినెంట్ కల్నల్ వి.వి.బీ.రెడ్డి అకాల మృతి బాధాకరం

**-బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్**

మోత్కూరు, ప్రభాతవార్త :



అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైన్యానికి చెందిన చీతా అనే హెలికాప్టర్ కుప్పకూలిపోయి లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ భానురెడ్డి (వి.వి.బీ.రెడ్డి) అకాల మృతి పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన అకాల మృతి పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. వి.వి.బీ.రెడ్డి తన చిన్నతనం నుండి ఆర్మీలో పని చేయాలని పట్టుదలతో తాను అనుకున్న లక్ష్యాలను 2007వ సంవత్సరంలో ఆర్మీలో ఉద్యోగం సాధించి అంచెలంచెలుగా లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి ఎదిగి హెలికాప్టర్ ఫైలెట్‌గా విధులు నిర్వహిస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం విధి నిర్వహణలో భాగంగా హెలికాప్టర్ అస్సాం రాష్ట్రానికి వెళ్తుండగా టేకాఫ్ యిన 15 నిమిషాలలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ తెగిపోవడంతో హెలికాప్టర్ కుప్పకూలి పోయి వినయ్ భానురెడ్డి అకాల మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. వినయ్ భానురెడ్డి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక బీసీ సంఘం నాయకులు చిలుకమర్రి బాబు చారి, సరబోజు రవి, అన్నం దాసుమత్స్యగిరి, దొంతోజు సోమయ్య, బోడ భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విచారణ జరిపిన డీఎల్‌పీవో

**-గ్రామపంచాయతీ రికార్డు సీజ్**

గుండాల, ప్రభాతవార్త :



ప్రభుత్వ నిబంధనలకు విరుదనంగా గ్రామపంచాయతీ నిధులను సర్పంచ్ దుర్వినియోగం చేశారని మండలంలోని సీతారాంపురం మాజీ సర్పంచ్ జోగు శ్రీశైలం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం భువనగిరి డీఎల్‌పీవో కొమ్మగళ్ళ యాదగిరి విచారణ జరిపారు. సీతారాంపురం గ్రామసర్పంచ్ మలిపెద్ది మాధవి గ్రామపంచాయతీకి వచ్చే నిధులను నిబంధనలను తుంగలో తొక్కుతూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, ఆ గ్రామ మాజీ సర్పంచ్ జోగు శ్రీశైలం చేసిన ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులతో పాటు గ్రామసర్పంచ్ పాలకవర్గ సభ్యులతో వేరు వేరుగా వాగ్మూలం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్రమైన విచారణ జరిపి జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు నివేదించడం జరుగుతుందని డీఎల్‌పీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి, ఉపసర్పంచ్ పాలడుగు మల్లేశం, మాజీ సర్పంచ్ జోగు శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి గుండిగె ధనంజయతో పాటు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందించాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని రైతులకు ఎస్ఎల్ఎన్ఎస్ అగ్రిటెక్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఎల్ఎన్ఎస్ అగ్రిటెక్ వ్యవసాయ పనిముట్ల షోరూంను ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులో ఉంచడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, జీ.కాశీనాథ్, గడ్డం దశరథ, కట్టెకోల హనుమంత్, తండా శ్రీశైలం, గుండెగాని ఐలయ్య, పూర మల్లేశం, సంస్థ ప్రతినిధులు రంగ సత్యనారాయణ, మల్లం సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

**-డిసిపి రాజేష్ చంద్ర**

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రభుత్వ స్థలంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని డిసిపి రాజేష్‌చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఎటువంటి విగ్రహాలను ఆవిష్కరించినా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారందరిని పరిమిత కాలమైన ఒక ఏడాది పాటు సంబంధిత ఎంఆర్ఓ ముందు బైండ్ ఓవర్ కూడా చేయబడునని తెలిపారు. గ్రామ పంచాయతీ తీర్మానం గాని, పంచాయతీ కార్యదర్శిగాని ప్రభుత్వ స్థలంలో విగ్రహాలను పెట్టమని అనుమతులు ఇవ్వడానికి అర్హులు కాదని కేవలం జిల్లా కలెక్టర్ మాత్రమే ఇందుకు అనుమతులు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ


తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ధర్మారం, రామోజీనాయక్ తండా, గొల్లగూడెం గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఉచితంగా వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మా ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లు అందజేస్తామని, ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మళ్ళీ అభివృద్ధి జరుగుతుందని ధీమ వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందనుకుంటే ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ప్రతి గ్రామంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలే ఉన్నాయని తెలిపారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలని, వస్తే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని, బీర్ల ఫౌండేషన్‌తో నియోజకవర్గంలో అనేక రకాలుగా సేవ కార్యక్రమాలు చేస్తున్నామని, నాలుగు అంబులెన్స్‌లతో ఎవరికి ప్రమాదం జరిగిన వారిని ఆస్పత్రికి చేర్పుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని అనంతారం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో పాశం కల్పనకి రూ.60వేలు, బొంగు సోమయ్యకు రూ.15వేలసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మ చిన్నపరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బొంగు శ్రీశైలం యాదవ్, వార్డ్ మెంబర్ బొంగు లక్ష్మి, మండల యువజన సెక్రెటరీ జోలం రామకృష్ణ యాదవ్, గ్రామ యూత్ అధ్యక్షుడు కొత్త రమేష్ యాదవ్, గ్రామ యూత్ సెక్రటరీ బొంగు రమేష్ యాదవ్, నాయకులు ఎండి.రషీద్, ఇట్టబోయిన ఐలయ్య, బత్తుల సోమనసయ్య, ఆది కిషన్, ఆది భోజరాజు, చొప్పరి సాయిలు, బొంగు ఎల్లయ్య బాల్నె నరసింహ, అయోధ్య, సోమయ్య, సత్తయ్య, యాదయ్య, స్వామి, నరసయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన వారు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఉలిపే శిరీషకు రూ.80వేలు చెక్కు, జెట్ట నర్సింహకు రూ.28వేలు చెక్కు మంజూరు కాగా శుక్రవారం ఎంపీటీసీ మెట్టె నర్సింహ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఈరమల్ల బాలేశ్వర్‌లు, సర్పంచ్ ఉలిపే మల్లేశంతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొట్టాల్ల పార్వతమ్మ, మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్, మెదె లింగస్వామి, రాములు, అమరెందర్, అంజయ్య, భరత్, శ్రీశైలం, యెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎం.పీ కోమటిరెడ్డి

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన దడిద కృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలియడంతో వెంటనే స్పందించిన ఎంపీ కోమటిరెడ్డి బాధిత కుటుంబానికి తన వ్యక్తిగత సహాయకులు సైదులుతో రూ.50వేలు పంపగా శుక్రవారం దడిద జ్యోతికి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. పిల్లల కోసం మృతుడికి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆర్థిక సాయం పంపినందుకు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దడిద క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, స్థానిక ఎంపీటీసీ మొర్రి బాలమ్మ, సీనియర్ న్యాయవాది సామాజిక కార్యకర్త విద్యాసాగర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చౌళ్ళ రామారం సర్పంచ్ నిమ్మనగోటి జోజిపాశం సత్యనారాయణ, వల్లంభట్ల రవీందర్‌రావు, మొర్రి శ్రీనివాస్, బండి మధు, గ్రామశాఖ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, ఉపసర్పంచ్ లలిత, గ్రామస్తులు, దడిత సోమయ్య, ననుబోతు మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి 17 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల పరిధిలోని మర్రికుంట తండాలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మండల జడ్పిటిసి దూపటి అంజలి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణకు వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పైబడిన అవసరమున్న వారికి మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్ సమతరాణి, సూపర్వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, లలిత, పంచాయతి కార్యదర్శి ఇర్ఫాన్, యాకుబ్ నాయక్, సరిత, వెంకటమ్మ, రజిత, ఎల్లేష్, ఆశా, అంగనివాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మడి సోమనర్సయ్యను సన్మానించిన మండల నాయకులు

నాగారం 17 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఇమ్మడి సోమనర్సయ్య ప్రమాణ స్వీకారానికి శుక్రవారం నాగారం బిఆర్ఎస్ మండల నాయకులు హాజరై సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల అధికార ప్రతినిధి చంద్రమౌళి, మండల యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ మహేందర్, తిగుల్ల యాదగిరి, పవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## తాడి చెట్టు పై నుంచి పడి వ్యక్తికి గాయాలు

నాగారం 17 ప్రభాతవార్త



తాడి చెట్టు పై నుండి జారి కిందపడి వ్యక్తికి గాయాలైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బాలగాని నారాయణ రోజువారి లాగానే తాడి చెట్టు ఎక్కుతుండగా వర్షం పడడంతో తాడి చెట్టు ఆరకపోవడంతో మోకు జారి పైనుండి కింద పడి కాళ్ల విరిగాయి. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రాష్ట్ర మున్సిపల్ ఫోరం ఉపాధ్యక్షులుగా రజిని

తిరుమలగిరి 17 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మెన్ల ఫోరం ఉపాధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాల్టీ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికైన తనకు సహకరించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌కు ఆమె ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువత స్వయంఉపాధితో ముందుకు సాగాలి

నార్కట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త



మారుతున్న సమాజానికి తగినట్లుగా యువత వ్యాపార రంగంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం ఉపాధితో ముందుకు సాగాలని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో బొబ్బలి మల్లేశం నూతనంగా ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, మట్టిపల్లి రాజు, చెర్వుగట్టు ఆలయ మాజీ డైరెక్టర్లు రాధారపు భిక్షపతి, బొబ్బలి దేవేందర్, రాగిరి శివశంకర్, బొబ్బలి మహేశ్, జాల రమేశ్, జాని , వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న ప్రతిష్ఠా మహోత్సవాలు

నార్కట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త



మండలంలోని నెైబాయి గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా అర్చకుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మండప పూజలు, ప్రధాన దేవతాహ్వానాలు, జలాధివాసం, పుష్ప శయ్యాధివాసం, ఉద్వాసన, ధాన్యాధివాసం, హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరిగినవి. కార్యక్రమాలలో ముఖ్యమైన నవగ్రహ, గణపతి, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపనలు అనంతరం భక్తులకు దాత పాశం గోపాల్ రెడ్డి హేమలతల సహకారంతో అన్నప్రసాద వితరణలు జరుగనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ నిర్వహణ కమిటి కోరారు. కార్యక్రమాలలో ఎడవెల్లి సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గ్రామస్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న వేలంపాట

నార్కట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త



ఈ నెల 16న ప్రారంభమయిన యల్లారెడ్డిగూడెం పరిధిలోని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్ షిప్‌లోని ప్లాట్లు మరియు పాక్షిక నిర్మాణ గృహాల నాలుగవ విడత భౌతిక వేలంపాట నేటితో ముగుస్తుందని , ఉత్సాహంగల బిడ్డర్లు వేలంపాటలో పాల్గొని ప్లాట్లు మరియు గృహాలను కొనుగోలు చేసుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. రెండవరోజు వేలంపాటలో భాగంగా 38 ప్లాట్లు, 3 గృహాలు బిడ్డర్లు దక్కించుకున్నారని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు మరియు ఉద్యోగులనుండి వేలంపాటకు మం,ఇ స్పందని లభిస్తుందని అన్నారు. బిడ్డర్లకు సహాయంగా ఉదయాదిత్య భవన్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సమాచారం అందిస్తున్నామని అన్నారు. వేలంపాట కార్యక్రమంలో గృహ నిర్మాణ పి.డి రాజ్ కుమార్, సి.పి.ఓ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించాలి

నాగారం 17 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గం దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రకటించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఒకేసారి దళిత బంధు పథకం ఒకేసారి దళితులందరికి అందాలని సూచించారు. దళిత బంధు పథకం లబ్ధిదారులకు నేరుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక

నార్కట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త




విద్యార్థులు విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకుని జాతీయస్థాయిలో రాణించాలని మహాత్మా గాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. చండీగఢ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2022–23 లో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థి రామినేని శివలింగేశ్వర సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఖేలో ఇండియా పోటీలకు ఎంపికయిన సందర్భంగా ఆయన సాయికి మరియు స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు డా॥ఉపేందర్ రెడ్డి, పి.డిలు డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డిలను ప్రశంసించారు.

## నాగరాజును పరామర్శించిన మనోజ్

నార్కట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రధాన అనుచరుడు జనిగె నాగరాజు గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ నాగరాజు నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మోధైర్యాన్ని కలిగించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## స్వామి వారి కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని రాశి ఫ్యాక్టరీ వద్ద గల కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి దివ్యకళ్యాణోత్సవం నేటి ఉదయం 11 గంటలకు నిర్వహించబడనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, అనంతరం అందించే స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదములను స్వీకరించాలని ఆలయ చైర్మన్ కొండ లక్ష్మయ్య ఒక ప్రకటనలో కోరారు.

## బొడ్రాయి ప్రతిష్టకు రూ.2,20,116లు విరాళం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాతన కార్యక్రమానికి మండల కేంద్రం రెడ్డిసంఘం తరుపున 2,20,116ల నగదును సర్పంచ్ జెన్నాయికోడె నగేష్‌కు రెడ్డి సంఘం అధ్యక్షుడు తుమ్మల నర్సిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత్రా ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, బొబ్బల అంజిరెడ్డి, పద్మారెడ్డి, పాశం అనంతరెడ్డి, బూరెడ్డి మల్లారెడ్డి, రంగారెడ్డి, నాగం జానిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, పోతగాని మల్లేశం, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఫెనాల్టీ పేరుతో రైస్ ఇండస్ట్రీని దోచుకున్న గత పాలకులు

**తెలంగాణ రాకముందు విద్యుత్ ఫీక్ డిమాండ్ 6 వేల మెగావాట్లు ఉండే**

**నేడు 15 వేలకు పైనే**

**దేశంలో ప్రస్తుతం విద్యుత్ కోతలేని తెలంగాణ రాష్ట్రం**

**ఎక్కడ నుండి ఆన్‌లైన్‌లో అప్లై చేసిన పరిశ్రమలకు అనుమతులిచ్చే టిఎస్ ఐ పాస్**

**విధానం ప్రపంచంలోనే తెలంగాణలో తప్ప ఎక్కడ లేదు**

**దేశంలో నడుస్తున్న ప్రభుత్వం ప్రజల కోసం కాదు.. అదానీ అంబానీల కోసమే**

**మోడీ పాలనలో గుజరాత్‌తో పాటు దేశంలో ఆకలికేకలు**

**కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఆకలికేకలు మటు మాయం**

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కెసిఆర్‌దే**

**రైస్ మిల్లర్ అధ్యక్షుడిగా సోనర్సయ్య ప్రమాణ స్వీకారం**



*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్ అసోషియేషన్ అధ్యక్షులుగా ఇమ్మడి సోమనర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఇమ్మడి సోమనర్సయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యమ్రాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న తెలంగాణ నేడు దేశంలో విద్యుత్ సరఫరాలో అగ్రగామిగా ఉన్నది. గతంలో విద్యుత్ వాడుకుంటే ఫీక్ అవర్ పేరుతో ఫైన్లు వేసే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా మిల్లర్లకు అవకాశం కల్పించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. గత ప్రభుత్వాలలో పరిశ్రమలు పెట్టుకోవాలంటే ఏళ్ల తరబడి తిరిగే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుంటే 15 రోజులలో పరిశ్రమలకు అనుమతులు వస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేని కొన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధికి అడ్డుపడుతూ ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా ప్రకటన చేస్తున్నారని అలాంటి వారిని ప్రజలు నమ్మొద్దన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు చట్టాలను అమలు చేస్తె రైతులను గమాస్తాలను చేస్తున్నారని తెలియజేశారు. భారతదేశంలో ప్రభుత్వం అదాని కోసం మాత్రమే నడిపిస్తుందని గుజరాత్‌లో గత 25 సంవత్సరాలలో బిపిఎల్ రేటు ఎనిమిదిన్నర శాతం పెరిగిందని మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బిపిఎల్ శాతం తగ్గిందన్నారు. భారతదేశానికి పరిశ్రమలు రావాలంటే భయపడుతున్నారని ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు భారతదేశం నుండి పారిపోయే పరిస్థితి కల్పిస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశంలో ఆకలి శాతం పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఒకంటే దిగజారి పోయిందని బిజెపి ప్రభుత్వం ఆకలి దరిద్రంలోకి నెట్టిందన్నారు. వరి ధాన్యం పండిస్తున్న అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. అన్ని రంగాలను ఒకే పద్ధతులలో అభివృద్ధి చేసుకుంటూ వ్యాపారస్తులను ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రభుత్వంపై ఉందని భరోసా కల్పించారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఇమ్మడి సోమనర్సయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి, భువనగిరి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ. గంప నాగేందర్, రజాక్, అమరేందర్, రవిందర్, ప్రభాకర్‌రావు, సుధాకర్‌రావు, యాదగిరి, శ్రీనివాస్, తునికిపాటి రాంబాబు, రైస్ మిల్లర్ల అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్షించిన కలెక్టర్





*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

మండల స్థాయి అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పని చేయాలని, గ్రామీణ వ్యవస్థలో ప్రభావ వంతంగా మార్పు సాధించేందుకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం టిటిడిసిలో ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిడిలు, డిఎల్‌పిఓలు, ఎపిఓలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబలైజేషన్,పనుల గుర్తింపు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, గ్రామ పంచాయితీ ట్యాంకర్ల వినియోగం నర్సరీలు, మొక్కల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ మండలాల వారిగా సుదీర్ఘంగా సమీక్షించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో ప్రగతిలో రాష్ట్రంలో జిల్లాను ముందుస్థానంలో నిలిచేలా సమన్వయంతో టీమ్ లాగా పని చేయాలని అన్నారు. లేబర్ టర్నోవర్ చాలా మండలాలు, గ్రామాల్లో తగ్గుతూ వస్తోందని, వారం రోజుల్లో ఆయా గ్రామాల వారీగా లేబర్ రిపోర్ట్ పరిశీలిస్తూ కలెక్టర్ సమీక్షించారు. నల్లగొండ పెద్ద జిల్లాలో గ్రామీణ ప్రాంతం ఎక్కువగా వుందని, ఎక్కువ మంది కూలీల పేర్లు నమోదయ్యేలా చూడాలని, వ్యవసాయ పనులు తగ్గుతున్నందున, ప్రతీ గ్రామంలో ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తక్కువ కూలీలు వస్తున్న గ్రామాలపై ఎక్కువ దృష్టి సారించాలని, మండల స్థాయి అధికారులతో వారంలో రెండు, మూడు సార్లు సమీక్షించాలని జిల్లా పరిషత్ సీఈఓకు సూచించారు. అదే విధంగా అధికారులు నీతి నిజాయితీతో పని చేయలి. కానీ తప్పుడు నివేదికలు, సమాచారం ఇచ్చినట్లయితే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ అన్నారు. ఉపాధి హామీ పథకం అమలును జిల్లా స్థాయి నుండి నాతో పాటు అధనపు కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులను క్షేత్రస్థాయిలోని అన్ని గ్రామాలలో పర్యటించి పనులు సమీక్షిస్తామని తెలిపారు. దీనితోపాటు హరితహారం కార్యక్రమం కోసం వేసవి తర్వాత జూన్ 2023 వరకు సిద్దంగా ఉండాలని ఆయన తెలిపారు. అందుకోసం ప్రభుత్వ ఖాళీ స్థలాలను, ప్రభుత్వ పాఠశాలలను, వివిధ ప్రభుత్వ శాఖాలు, రైస్‌మిల్లులు, గోదాములు, పరిశ్రమలు కాలనీలు, మొదలగు వాటిని గుర్తించి మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధ చేసుకోవాలని అధికారులను కోరారు. నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణపై శ్రద్ధ వహించాలని, ఇటీవల ఆయా గ్రామాలలో నర్సరీలు పరిశీలించినప్పుడు నర్సరీల నిర్వహణ ఆశించిన విధంగా లేదని అన్నారు. సమావేశంలో ముందుగా పంచాయితీ రాజ్ ఈ.ఈలు, డిప్యూటి ఈ.ఈ.లు ఏ.ఈ.లతో ఉపాధి హామీ కింద సిసి రోడ్లు, మన ఊరు మన బడి క్రింద పాఠశాలలో కిచెన్ షెడ్‌లు, ప్రహారీ గోడలు, శౌచాలయాల వంటి నిర్మాణాలు చేపట్టి ఖర్చును జెనరేట్ చేస్తూ ఎఫ్‌టిఓలో వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఇంజనీర్లకు సూచించారు. పనులు చేపట్టి రికార్డ్సు నమోదు చేయాలని మెటీరియల్ కంపోనేంట్ కోసం సిద్దంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా,జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ద్వారా ఇంటి వద్దకే

## రాములోరి తలంబ్రాలు





*పెన్‌పహాడ్, మార్చి 17, ప్రభాతవార్త:*

భద్రాచలంలో రానున్న శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం చూడలేని భక్తులకు స్పీడ్ పోస్ట్ ద్వారా పవిత్రమైన కళ్యాణ తాళంబ్రాలు, ముత్యాల తాళంబ్రాలు ఇంటి వద్దనే పొందవచ్చుని హుజూర్ నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి సందీప్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే కళ్యాణం సందర్భంగా తాళంబ్రాలు కావాల్సిన వారి కోసం తపాలా శాఖ గత రెండు, మూతు సంవత్సరాలుగా సన్నాహాలు చేస్తుందని, అంత్రాలయ అర్చన తాళంబ్రాలకు రూ.450 ముత్యాల తాళంబ్రాలకుక రూ.150 స్థానిక తపాలా కార్యాలయాల్లో చెల్లించిన భక్తులకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటి వద్దనే అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్షల్ గొల్లపెల్లి కోటయ్య, సభ్ పోస్ట్ మాస్టర్ దరావత్ చందులాల్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

*కట్టంగూర్, మార్చి 17 ప్రభాతవార్త*

గత 20 ఏళ్లుగా సెర్ఫ్ సంస్థలో పనిచేస్తున్న వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సెర్ఫ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తమకు సంస్థ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కనీస వేతనం 26,000/- ఇవ్వాలని, డ్రెస్ కోడ్, ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆన్లైన్ విధానాన్ని తొలగించాలని కోరారు. ప్రబుత్వం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం భిక్షాటన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గద్దపాటి నగేష్,కోశాధికారి కంచర్ల సుజాత,ఉపాధ్యక్షురాలు పొడిచేటి సులోచన,ఎర్ర శైలజ,చేగోని నాగమణి, పబ్బు సరిత, శోభ, ధనమ్మ, శ్రీధర్ ఉన్నారు.

